www.andhrajyothy.com vizianagaram

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16 విజయనగరం

బుధవారం 16 ఆగస్టు 2017





ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రం అందుకుంటున్న జడ్పీ సీఈవో అనిత



పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

అభివృద్ధికి సంకల్పం

- జిల్లా వెనుకబాటును పారదోలుదాం
- రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం
- 2018 నాటికి తారకరామ తీర్థ సాగర్ పూర్తి
- పేదలందరికీ ఇళ్లు.. పరిశ్రమలకూ ప్రోత్సాహం
- విద్య.. వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు



ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న గంటా శ్రీనివాసరావు

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథాన నడిపించడమే మన ముందున్న లక్ష్యమని జిల్లా ఇన్‌చార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. విజయనగరం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర విభజన అనంతరం సాధించిన ప్రగతిని వివరించారు. రాష్ట్ర విభజనతో వేలకోట్ల లోటు

- మిగతా 14లో



సాంస్కృతిక ప్రదర్శనలను తన సెల్‌లో బంధిస్తున్న కలెక్టర్ వివేక్



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు



విద్యార్థినుల ప్రదర్శన



ప్రత్యేక ఆకర్షణగా బాడంగి స్కూల్ విద్యార్థుల ప్రదర్శన

పిడుగుపడి భర్త మృతి

భార్యకు తీవ్రగాయాలు

అనాథలైన పిల్లలు

(లక్కవరపుకోట)

మండలంలోని కళ్లేపల్లి పంచాయతీ శివారుగ్రామం పూడివానిపాలెంలో మంగళవారం మధ్యాహ్నం పొలం పనుల్లో ఉన్న భార్య,భర్తలపై పిడుగుపడింది. భర్త కిల్లి అప్పల్ల(55) అక్కడికక్కడే మృతిచెందగా భార్య అమ్మాయిలు తీవ్రంగా - మిగతా 14లో



మృతిచెందిన అప్పల్ల

తప్పిన ముప్పు

చెట్టును ఢీకొని ఆగిన స్కూల్ బస్సు

13 మంది విద్యార్థులకు గాయాలు

(భోగాపురం)

భోగాపురం గ్రామ సమీపం ఆర్ అండ్‌బీ రహదారిలో మంగళవారం చంద్రా విద్యానికేతన్ స్కూల్ బస్సు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో కారిగొల్లపేట, కొయ్యపేటకు చెందిన 13 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. ఆ వివరాలిలా ఉన్నాయి. స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా కారిగొల్లపేట, కొయ్యపేటకు- మిగతా 14లో



ఘటికుడే

7లో

- గణేష్ మహా ముదురు
- వివాదాలకు చిరునామా
- మెడికల్ లీవ్ పేరుతో విధులకు గైర్హాజరు



ప్రతిభకు ప్రశంస

రాష్ట్రమంత్రి గంటా శ్రీనివాసరావు నుంచి ప్రశంసా పత్రాలు అందుకుంటున్న జె.విజయలక్ష్మి, ముఖ్య ప్రణాళిక అధికారి, ఎన్‌వీ రమణమూర్తి, ఎస్‌ఈ, గ్రామీణ తాగునీటి విభాగం, ఏఈ రాబర్ట్సు, పీడీ, ఐసీడీఎస్, ఎం.శ్రీనివాసరావు, ఏడీ, మార్కెటింగ్, ఎంవీ రమణమూర్తి, తహసీల్దారు, మెరకముడిదాం, డి.పెంటయ్య, తహసీల్దారు, డెంకాడ, జి.హేమంతకుమార్, డిప్యూటీ తహసీల్దార్, మెరకముడిదాం, ఎన్‌డీ కిషోర్, జూనియర్ సహాయకులు, ఎస్‌కోట, బి.రత్నకుమార్, తహసీల్దారు, రామభద్రపురం, సీహెచ్ రాధాకృష్ణమూర్తి, డీటీ, గరుగుబిల్లి, జి.శ్రీరామూర్తి, డీటీ, యూనిట్-3, ఆర్.ఆనందకుమార్, డీటీ, డీఎస్‌వో కార్యాలయం, టి.శ్రీనివాసరావు, సీఎస్‌డీటీ, విజయనగరం, పి.శ్రావణ్‌కుమార్, ఈడీఎం, కేఆర్ఆర్‌సీ, కృష్ణమూర్తి (కోనేరు రంగారావు కమిటీ, సీవో, జి.రాము, కలెక్టరేట్, సూపరింటెండెంట్, ఐ.సూర్యనారాయణ, డీటీ, కలెక్టరేట్, ఎం.ఉమ, ఎస్‌ఏ, కలెక్టరేట్, వై.కిరణ్‌కుమార్, ఎస్‌ఏ, కలెక్టరేట్.



పి.కేశవరావు, ఏపీపీ, విజయనగరం, ఇ.నర్సింగరావు, సీఐ, భోగాపురం, యు.మహేష్, ఎస్ఐ, భోగాపురం, డీడీ నాయుడు, ఎస్ఐ, రామభద్రపురం, ఎస్.అమ్మినాయుడు, ఎస్ఐ, బొబ్బిలి, జి.మురళీధర్, ఆర్ఎస్ఐ, విజయనగరం, కె.విక్రమరావు, ఏఎస్ఐ, విజయనగరం, బి.సూర్యారావు పట్నాయక్, సూపరింటెండెంట్, విజయనగరం, బి.సీతారాములు, ఆర్ఎస్ఐ, విజయనగరం, ఎస్ ప్రకాశరావు, ఏఆర్ ఎస్ఐ విజయనగరం, ఎం.ఉమామహేశ్వరనాయుడు, ఏఓ, సీతానగరం.



ఎల్.రాజశేఖర్, ఏవో, మెంటాడ, జె.సంజీవరావు, ఎంపీఈవో, భోగాపురం, డాక్టర్ రామకృష్ణ, ఏడీఏ, సాలూరు, డాక్టర్ రామారావు వీఏఎస్, బగ్గందరవలస, ఎం.కృష్ణ, లైవ్‌స్టాక్ యూనిట్ నెల్లిమర్ల, ఎం.మురళీకృష్ణ, అటవీశాఖ కురుపాం, కె.రామారావు, అటవీశాఖ, విజయనగరం, వి.లావణ్య, అటవీశాఖ రామభద్రపురం రేంజ్, ఎం.దుర్గాప్రసాద్, అటవీశాఖ, వి.సత్యనారాయణమూర్తి, ఈఈపీఆర్, వీవీఎస్ ప్రసాద్, డీఈటీఆర్.



డి.చిన్నంనాయుడు, ఏఈ, భోగాపురం, కేఎల్ పద్మకల, ఏఈ, పార్వతీపురం, పీబీవీపీ విజయ్‌కుమార్, జేఈ నెల్లిమర్ల, ఎం.తిరుపతినాయుడు, జేఈ భోగాపురం, కె.సత్యనారాయణ, ఏఈ, విజయనగరం, డాక్టర్ పీవీ లక్ష్మి, పాచిపెంట, డాక్టర్ నసీరుద్దీన్ షేక్, చల్లపేట, డాక్టర్ వి.అప్పలనాయుడు, సివిల్ అసిస్టెంట్ సర్జన్, ఆరుద్ర, ఐసీడీఎస్, భోగాపురం, వాణి పండా, సూపరింటెండెంట్, సాలూరు, ఎం.వెంకటరమణ, ఏఈ, గృహనిర్మాణ శాఖ, గరివిడి.



పి.అప్పయ్య, ఏఈ, రామభద్రపురం, జి.శ్రీరామ్మూర్తి, సూపరింటెండెంట్ విద్యాశాఖ, టి.భానుప్రసాదరావు, ఎస్‌ఏ విద్యాశాఖ, జి.ఆనందకుమార్, సైట్ ఇంజినీర్, ఎస్ఎస్ఏ, బి.జ్యోతి, ఎస్‌వో, కేజీబీవీ, గంట్యాడ, ఎస్.సుబ్బారావు, ఏవో, వృత్తివిద్యా కార్యాలయం, బి.రామానందం, ఏఎస్‌డబ్ల్యూవో, గరివిడి, ఎస్.అరుణ్‌కుమార్, ఎస్‌ఏ, వికలాంగుల శాఖ, వి.సత్యనారాయణ, ఏజీఎం, స్త్రీనిధి, డి.మార్టిన్, డీపీఎం, వెలుగు, బి.చిన్నారావు, ఏపీఎం, తెర్లాం.



కె.పెంటయ్య, ఏపీఎం బొండపల్లి, ఏ.లక్ష్మునాయుడు, మెప్మా, బి.లక్ష్మీనారాయణ, పరిశ్రమలశాఖ, ఎన్.సుబ్రహ్మణ్యం, ఏసీఎల్ కార్మికశాఖ, వి.పద్మావతి, సహాయక రిజిస్ట్రర్, సహకార కార్యాలయం, పి.మేరి, హెచ్‌డబ్ల్యూవో, గజపతినగరం, ఎ.భాస్కరరావు, ఈవీపీఆర్డీ, రామభద్రపురం, ఎస్‌బీ శ్రావణ్‌కుమార్, జేఏ, డీపీవో కార్యాలయం, బి.కృష్ణవేణి, సర్పంచ్, పెదభోగిల, బి.రామకృష్ణ నాయుడు, సర్పంచ్ కర్లాం, కె.ప్రవీణ్‌కుమార్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్.



జి.సుజన, సహాయ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, ఎం.వెంకటరావు, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్, కొత్తవలస, ఏఎస్ దొర (ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ పార్వతీపురం, పి.సత్యకుమార్, డీసీ, సేల్ టాక్స్, వై.విజయభాస్కర్, ఏసీ సేల్‌టాక్స్, వి.లక్ష్మణరావు, ఉప ఖజానా అధికారి గజపతినగరం, ఎల్.సత్యనారామణ, ఏడీ వ్యవసాయశాఖ బొబ్బిలి, వై.సురేష్‌కుమార్, ఏఈ, విద్యుత్ శాఖ, ఎస్.కోట, టీఎస్‌వీ రజనీకాంత్, జేఏవో విద్యుత్ శాఖ విజయనగరం, ఎం.విజయ్‌కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ నెట్ క్యాబ్, జీఎస్ వర్మ(ఆర్ఈసీఎస్, చీపురుపల్లి.



ఎం.గణేష్, డిప్యూటీ జైలర్ విజయనగరం, బి.ప్రసాదరావు, డిప్యూటీ సూపరింటెండెంట్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, జి.శంకరరావు, ఏఈ ఇరిగేషన్ పార్వతీపురం, ఎస్‌కే వెంకటాచార్యులు, ఏఈ, టీటీపీఆర్ ఇరిగేషన్ విజయనగరం, ఆర్.సింహాచలం, సర్వేయర్, డెంకాడ, టీడీఎస్ స్వరూప్, ఏడీ సర్వేయర్, బి.వసంతసాయి, చేనేత జౌళిశాఖ, ఎం.రమేష్‌బాబు, వెయిట్ లిఫ్టింగ్ శిక్షకుడు, కె.సతీష్ కుమార్, బ్రాంచ్ మేనేజర్, వికాస్ గ్రామీణ బ్యాంక్, ఎల్.కోట, ఎస్‌వీఎస్ఎన్ మూర్తి, స్టేట్‌బ్యాంక్, తెర్లాం, టి.చిన్నారావు, సూపరింటెండెంట్, ట్రైబుల్ వెల్ఫేర్ పార్వతీపురం.



బి.శ్రీనివాసరావు, హెచ్ఎం, ఆశ్రమ పాఠశాల, టిక్కుబాయి, డీవీ చలం, ఏపీడీ డ్వామా గజపతినగరం, సీహెచ్ రామారావు, ఏపీవో, చీపురుపల్లి, జి.వెంకటరావు, ఎంపీడీవో, మెంటాడ, కె.రాజ్‌కుమార్, ఎంపీడీవో, నెల్లిమర్ల,



ఎ.త్రినాథరావు, ఎంపీడీవో బొబ్బిలి, వి.వీరభద్రరావు, చీఫ్ ఇంజినీర్ భీమసింగి, పీవీఎస్ఎన్ భానురాజు, ఏసీ, దేవాదాయశాఖ, కె.చంద్రమౌళి, డీపీ, ఎల్ఆర్ పార్వతీపురం, ఆర్.బాలమురళీకృష్ణ, సీఎస్‌డీటీ, బొబ్బిలి, పత్రి దినకర్, ఎస్ఐ కోమరాడ, సీహెచ్ ప్రసాద్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ పార్వతీపురం మున్సిపాల్టి, ఆర్.ప్రసాదరావు, ఎక్సైజ్‌శాఖ పార్వతీపురం, ఎంవీఎస్ లోకేశ్వరరావు, సీఐ ఎక్సైజ్, నాగేశ్వరరావు, హెచ్‌సీ, ఎక్సైజ్, రోటరీక్లబ్ ప్రతినిధి, విజయనగరం, భరత్ చందర్, బాలమేధావి.

ఆటోలు ఢీ: తొమ్మిది మందికి గాయాలు



క్షతగాత్రుల తరలింపు

సాలూరు రూరల్: ఎదురెదురుగా వస్తున్న రెండు ఆటోలు ఢీ కొనడంతో తొమ్మిది మందికి గాయాలైన ఘటన మడతనవలస సమీపంలో మంగళవారం జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన రూరల్ ఎస్.ఐ గణేష్ తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. కందులపథం నుంచి వస్తున్న ఆటోను మామిడిపల్లి నుంచి వెళ్తున్న ఆటో మడతనవలస సమీపంలో ఢీ కొన్నట్లు వివరించారు. ఈ ఘటనలో మామిడిపల్లి నుంచి వెళ్తున్న ఆటోలోని చింతలవలసకు చెందిన తాడంగి జయ, బిడ్డిక పరమేశు, కొండ కెంగువకు చెందిన దండాసి మేరి, దండాసి సీతారాం, కందుల పథానికి చెందిన సింగారపు రామలక్ష్మి, సింగారపు రామకృష్ణ, సింగారపు రఘుభూషణ్, ఒడిశా జోరిగాంనకు చెందిన గొరుసు గౌరు, కొట్టుపరువు కొత్తవలసకు చెందిన చింతాడ అన్నయ్య గాయపడ్డారు. గాయపడిన వారిని సాలూరు సీహెచ్ఎస్సీకి తరలించి చికిత్స అందించారు. అందులో తాడంగి జయ, బిడ్డిక పరమేశు, సింగారపు రామ లక్ష్మి, దండాసి మేరి, సింగారపు రఘు భూషణ్‌లను విజయనగరం కేంద్రాస్పత్రికి మెరుగైన చికిత్స కోసం తరలించారు. ఈ ప్రమాదానికి సంబంధించి ఆటో డ్రైవర్ సూరిబాబును అదుపులోకి తీసుకున్నామని రూరల్ ఎస్.ఐ గణేష్ తెలిపారు.

'అగ్రిగోల్డ్' చైతన్యయాత్రకు తరలిరండి

సీపీఐ జిల్లా కార్యదర్శి కామేశ్వరరావు

శృంగవరపుకోట : అగ్రిగోల్డ్ బాధితులకు అండగా ఉంటామని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.కామేశ్వరరావు స్పష్టం చేశారు. ఈమేరకు మంగళవారం శృంగవరపుకోట సుబ్బిరామిరెడ్డి కల్యాణమండపంలో అగ్రిగోల్డ్ బాధితులతో సమావేశం ఆయన అయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఈనేపథ్యంలో బాధితులందరూ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో చేపట్టనున్న అగ్రిగోల్డ్ బాధితుల చైతన్యయాత్రకు తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా చైతన్యయాత్రకు సంబంధించిన గోడపత్రిక అవిష్కరించారు. ఆయనతో పాటు నాయకులు మద్దికృష్ణ, మద్ది మాణిక్యం తదితరులు ఉన్నారు.

'ఎమ్మెల్యే తీరుతో టీడీపీకి నష్టం'

జామి : గజపతినగరనం ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు వ్యవహరిస్తున్న తీరు టీడీపీకి నష్టం కలిగించేలా ఉందని జడ్పీటీసీ సభ్యుడు బండారు పెద్దబాబు ఆరోపించారు. ఈమేరకు మంగళవారం ఆయన జామి ఎంపీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని విజినిగిరికి చెందిన గొర్రుపాటి శ్రీనుకు మండల పరిషత్ సూపరింటెండెంట్‌గా ప్రమోషన్ ఇచ్చి జామికి డిప్యూటేషన్‌పై సూపరింటెండెంట్‌గా నియమించిన విషయాన్ని గుర్తుచేసిన ఆయన.. ఇప్పుడు అదే వ్యక్తికి ఇన్‌చార్జి ఎంపీడీవో బాధ్యతలు కట్టబెట్టడానికి ఎమ్మెల్యే యత్నిస్తున్నారని మండిపడ్డారు. దీనిపై జడ్పీ ఛైర్‌పర్సన్ స్వాతీరాణికి ఫిర్యాదు చేశామన్నారు. మండలంలో టీడీపీకి పెద్దదిక్కుగా ఉన్న జడ్పీ మాజీ ఛైర్మన్ లగుడు సింహాద్రికి గానీ.. తనకు గానీ ఎలాంటి సమాచారం లేకుండా గొర్రుపాటికి ఎంపీడీవోగా బాధ్యతలు అప్పగించడం మంచి పద్ధతి కాదన్నారు. వివాదాల మనస్తత్వం కలిగిన వ్యక్తికి బాధ్యతలు అప్పగిస్తే.. చివరకు పార్టీకి నష్టం కలుగుతుందని వివరించారు. ఎస్‌కోట, గజపతినగరం నియోజకవర్గాలు టీడీపీ చేజార్చుకునే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వెలిబుచ్చారు. పార్టీ అధిష్టానానికి ఎమ్మెల్యే తీరుపై నివేదిస్తామనీ.. న్యాయం జరగకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయించి గొర్రుపాటి నియామకాన్ని అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే నాయుడు గెలుపునకు చిత్తశుద్ధితో పని చేశాననీ.. ఎమ్మెల్యే మాత్రం నాయకులు సిఫారుసులు లేకుండా.. స్వతంత్రంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఆయన వైఖరి వల్ల నాయకులకు గౌరవం లేకుండా పోయిందన్నారు. ఎమ్మెల్యే అనాలోచిత చర్యలు వల్ల రెండు కమిటీలు ఏర్పడ్డాయనీ.. నాయకుల్లో సఖ్యత లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

కళాశాల విద్యార్థుల రక్తదానం

పార్వతీపురం టౌన్: పట్టణంలోని వేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా ఎన్‌సీసీ ఆఫీసర్ డీవీవీఎస్ గుప్తాతో పాటు విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ చలపతిరావు విద్యార్థులను అభినందించారు. ఆపదలో ఉన్నవారికి మీరిచ్చే రక్తం ప్రాణాలను కాపాడుతుందన్నారు. ఏన్నో సార్లు రక్తదానం చేసిన గుప్తాకు ప్రిన్సిపాల్ ప్రశంసలు అందజేశారు.


రక్తదానం చేస్తున్న ఎన్‌సీసీ ఆఫీసర్ గుప్తా

పట్టణాభివృద్ధికి సహకరించండి

● మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీదేవి

పార్వతీపురం టౌన్: పట్టణాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహనీయుల త్యాగఫలితమే నేడు సుఖ సంతోషాలతో జీవిస్తున్నామన్నారు. పట్టణంలో ఆర్థిక సంఘం నిధులు సుమారు రూ. 5 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బెలగాం జయప్రకాష్‌నారాయణ. ఆయా వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

సమరయోధుల త్యాగఫలం

పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సెయింట్ పీటర్స్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు పాల్గొన్నారు. జాతీయ జెండాను ఎగురవేసి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. బ్రిటీష్ పాలకుల చెర నుంచి రక్షించేందుకు ఎంతో మంది సమరయోధులు ప్రాణాలర్పించారన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో రెండవ అదనపు జిల్లా జడ్జి హెచ్.చంద్రశేఖర్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్ములు త్యాగఫలితమే నేటి స్వాంత్ర్య ఫలాలు అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రఫీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అగ్నిమాపక కేంద్రంలో బి.సోమేశ్వరరావు, శ్రీకృష్ణ పాఠశాలలో పోలా సత్యనారాయణలు జెండా ఎగురవేశారు. ఆడబడి వీధిలోని టీఆర్‌ఎంఎం పాఠశాలలో ఆ వార్డు కౌన్సిలర్ రెడ్డి రవికుమార్ ఎగురవేశారు.

పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

పట్టణ ప్రధాన రహదారిలో గాంధీ సత్రం వద్ద పట్టణ గ్రూపు దేవాలయాల ఈవో జి.శ్రీనివాసరావు జాతీయ పతకాన్ని ఎగురవేశారు. అనంతరం పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాక పూర్వం నుంచి గాంధీ సత్రం బాటసారులకు విశ్రాంతి మందిరంగా ఉండేదన్నారు.

బహుమతుల పంపిణీ

సింధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల విజేతలకు మజ్జి కృష్ణమోహన్ బహుమతులను అందజేశారు. అనంతరం పాతబస్టాండ్ కూడలిలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జొన్నాడ రమేష్, సభ్యులు బోటు రామకృష్ణ, కోలా శ్రీకాంత్, పాల్గొన్నారు.

స్థానిక నాలుగు రహదారుల కూడలి వద్ద శ్రీసాయి అమ్మ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాష్‌నారాయణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కమల, లక్ష్మణ, సభ్యులు భాస్కరరావు, నెహ్రూ యువకేంద్రం మండ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మోటార్ బైక్ ర్యాలీ

పట్టణ బీజేపీ అధ్యక్షుడు ఆల్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మోటారు బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మజ్జి తవిటిరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు.

రాయగడ రహదారి శివారున ఉన్న మోటార్ మెకానిక్‌లతో పాటు మెకానిక్‌ల షెడ్‌ల కార్మికులు జెండా పండుగను ఆనందోత్సాహాలతో నిర్వహించుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధులకు జోహార్లు అర్పించారు.

మొక్కల పంపిణీ

వెంకంపేటలో జాగాన రవిశంకర్ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు.

పార్వతీపురం శివారులోని ఆశాజ్యోతి ఆశ్రమంలో ఆశ్రమ డైరెక్టర్ డాక్టర్ మంచిపల్లి శ్రీరాములు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. స్థానిక సూర్యతేజ పాఠశాలలో కరస్పాండెంట్ పీఎస్ ప్రకాశరావు జాతీయ పతకాన్ని ఎగురవేశారు.


మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న చైర్‌పర్సన్ శ్రీదేవి



జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే చిరంజీవులు, అదనపు జిల్లా జడ్జి చంద్రశేఖర్


మోటార్ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


జెండా పండుగ చేసుకుంటున్న మెకానిక్‌లు, కార్మికులు


పతాకాన్ని ఎగురవేస్తున్న కరస్పాండెంట్ ప్రకాశరావు


సూర్యతేజ పాఠశాలలో జాతీయ పతాకం

ప్రమాదం జరిగితేనే పట్టించుకుంటారా...?

చినభోగిల (సీతానగరం): చినబోగిల రామినాయుడు చెరువు గటుపై విద్యుత్ స్తంభం ఒరిగి పడిపోవడానికి సిద్ధంగా ఉంది. ఈ గట్టుపై ఉన్న ప్రధాన రహదారిలో మక్కువ, చినభోగిల మీదుగా పార్వతీపురం, బొబ్బిలి వంటి పట్టణాలకు నిత్యం వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. విద్యుత్ స్తంభం కూలి ప్రమాదం సంభవిస్తే తప్ప పట్టించుకోరా? ప్రజలు ప్రశ్నిస్తున్నారు.


చెరువ గట్టుపై ఒరిగి ఉన్న విద్యుత్ స్తంభం

గ్యాస్ సమాచారం

పార్వతీపురం పెంటపాటి కామరాజు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో మంగళవారం వరకు బుక్ చేసుకున్న కురుపాం మండలం, గరుగుబిల్లి మండలం, పార్వతీపురం మండలం గోపాలపురం, పట్టణ వినియోగదారులకు బుధవారం గ్యాస్ సరఫరా అవు తుంది. ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేయ దల చిన వారు 9666023456 నెంర్‌కు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవాలి. ఫిర్యాదులు, సలహాల కోసం గ్యాస్ ఏజెన్సీ ల్యాండ్‌లైన్ 08963-221425, 221345 నెంబర్లను సంప్రదించాలి.

సినిమా గైడ్

వెంకటేశ్వర కళామందిర్ ------- ఫిదా
పద్మశ్రీ ----------------- ------ లై
సౌందర్య ------ నేనే రాజు నేనే మంత్రి

త్యాగధనుల ఫలితమే స్వాతంత్ర్యం

●ఎమ్మెల్యే చిరంజీవులు

పార్వతీపురం/టౌన్: సమరయోధుల త్యాగ ఫలితంగా లభించిన స్వాతంత్ర్యాన్ని ఈ రోజు మనం అనుభవిస్తున్నామని ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరంజీవులు, ఎమ్మెల్సీ జగదీష్, మాట్లాడుతూ బ్రిటీష్‌వారు దాస్య శృంకలాల నుంచి విముక్తి చేయడానికి మహాత్మాగాంధీ, భగత్‌సింగ్, శుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, వంటి మహనీయుల పోరాటం మరువలేనిదన్నారు.

ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదే వి, వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాష్ నారాయణ, పట్టణ టీడీపీ అధ్యక్షులు కోలా వెంకటరావు, వైద్యులు రామ్మోహనరావు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జగదీష్

280 లీటర్ల సారా స్వాధీనం

పార్వతీపురం టౌన్: అక్రమంగా తరలిస్తున్న సారాని స్పెషల్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ ఏఎస్ దొర, సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. పెదమరికి శివారులో మంగళవారం కప్పలాడ పంచాయతీ వేపవలసకి చెందిన హిమరిక పెంటన్న, హిమరిక నరేష్ సారా డబ్బాలను రవాణా చేస్తూ పట్టుబడ్డారన్నారు. పెదమరికిలోని సేనాపతి నాగేశ్వరరావు, సేనాపతి సుబ్బమ్మలకు దీన్ని ఇచ్చేందుకు తీసుకువెళుతున్నట్టు పట్టుబడ్డవారు తెలిపారన్నారు. ఈ దాడుల్లో హెచ్‌సీ బాలకృష్ణ, కానిస్టేబుల్స్ జి.రమేష్, జి.నాగభూషణం, ఎం.రమేష్, బి.దుర్గారావు, అనంత్, అప్పారావు, చైతన్యలు పాల్గొన్నారు.


నిందితులతో ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది


బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ

ఉపాధి సిబ్బందికి బహుమతుల పంపిణీ

బలిజిపేట: స్వాతంత్ర్యం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు మంగళవారం బహుమతులను అందజేశారు. ఎంపీపీ పెంకి పార్వతి చేతుల మీదుగా కబడ్డీ, రన్నింగ్, మ్యూజికల్ చైర్స్ విభాగాల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ఏపీవో ఈశ్వరమ్మతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ సేవకులకు ప్రశంసా పత్రాలు

పార్వతీపురం/టౌన్: ఐటీడీఏ కార్యాలయ, గిరిజన సంక్షేమశాఖ ఇంజినీరింగ్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులు, సిబ్బందికి ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఐటీడీఏ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఏడీ ప్రసాదరావు, డ్రైవర్ డీవీ రామకృష్ణారావు, ఆఫీస్ సబార్డినేట్ జి.సూర్యనారాయణ, గుమ్మలక్ష్మీపురం వైటీసీ మేనేజర్ ఎన్.విద్యాసాగర్, ఆఫీస్ సబార్డినేట్‌లు పి.అప్పన్న, టి.సన్యాసినాయుడు, టి.రమణ, జూనియర్ కన్సల్టెంట్ ఎ.దివ్యజ్యోతి, సీసీ టూ పీవో సురేష్, టైపిస్టు బి.సర్వేశ్వరరావు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. గిరిజన సంక్షేమశాఖలో బాధ్యతలు నిర్వహిస్తున్న టీడబ్ల్యూ ఏహెచ్‌ఎస్, కురుపాం హెచ్‌ఎం నారాయణరావు, స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ ప్రిన్సిపాల్ ఎం.నరసింహులు, జీటీడబ్ల్యూఏహెచ్‌ఎస్, పార్వతీపురం పాఠశాల అసిస్టెంట్ సీహెచ్ గోవిందరావు, గిరిజన హాస్టల్-2 హెచ్‌డబ్ల్యూవో, ధర్మలక్ష్మీపురం అప్పన్నదొర, జీపీఎస్ టీడబ్ల్యూ, ఉపాధ్యాయురాలు, వలసగూడ బి.రాధిక, జూనియర్ అసిస్టెంట్ జి.భాస్కరరావు, ఆఫీస్ సబార్డినేట్ జి.అనూష, వాచ్‌మెన్ టి.చిన్నారావు, కుక్ పి.అమ్మాజమ్మ పత్రాలు అందుకున్నారు. అలాగే మక్కువ తహసీల్దార్ కేవీ రామారావు, గుమ్మలక్ష్మీపురం డిప్యూటీ తహసీల్దార్ ఎస్వీ రమణ, సాలూరు డిప్యూటీ తహసీల్దార్ ఎస్.కృష్ణంరాజు, పాచి పెంట, కురుపాం తహసీల్దార్ కార్యాలయాల సీనియర్ అసిస్టెంట్ ఎన్.గంగరాజు, ఎన్.శే ఖర్, జూనియర్ అసిస్టెంట్ ఎన్.శ్రీనుబాబు, గుమ్మలక్ష్మీపురం మండలం చెముడుగూడ వీఆర్‌వో ఎ.గౌరమ్మకు పీవో ప్రశంసా పత్రాలు అందజేశారు. పోలీస్‌శాఖలో పి.దినకర్, జేవీ రమణ, జి.అప్పలనాయుడులు. ఎస్‌డీసీ, టీడబ్ల్యూ ఆఫీసులో జి.అప్పలరాజు, ఈఈ, ట్రైబుల్‌వెల్ఫేర్, పార్వతీపురంలో ఎస్.అశోక్, టి.మన్మథరావు, రవి, రాఘవేంద్ర, కోలక ఆదిలక్ష్మి, కె.చిన్నయ్య, జె.సత్తిరాజు. వైద్య ఆరోగ్య శాఖలో వి.సన్యాసిరాజు, డాక్టర్ కె.దినేంద్రరాజు, వి.సురేంద్రసాయి, జె.రాజ్యలక్ష్మి, వి.భవాని, వి.అప్పన్న ప్రశంసా పత్రాలు అందుకున్నవారిలో ఉన్నారు.

అదనపు పీడీ ఐడబ్ల్యూఎంపీ, ఐటీడీఏ, పార్వతీపురం విభాగంలో ఆర్.పోలినాయుడు, ఎం.ప్రతాప్, పి.రామారావు, అదనపు పీడీ, ఎంజీఎన్ ఆర్‌ఈజీఎస్, ఐటీడీఏ పార్వతీపురం విభా గంలో ఎ.శివప్రసాదరాజు, బి.దుర్గాప్రసాద్, ఐ.చంద్రశేఖర్, కె.కనకాచారి. ఏపీడీ వెలుగు విభాగంలో కె.సతీష్, పి.ప్రవీణ్‌కుమార్, ఎ.జయమ్మ, కె.త్రినాథమ్మ, సీహెచ్.గంగయ్య, కె.సత్యనారాయణ, పి.నాగేశ్వరరావు, యు. పార్వతి, ఎస్.తిరుపతి, కె.పాపారావు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సంద ర్భంగా పీవో మాట్లాడుతూ విధి నిర్వహ ణలో ఎవరైతే చిత్తశుద్ధితో పనిచేస్తారో వారికి గుర్తింపు ఉంటుందని అన్నారు.

పిల్లలకు బహుమతులు పంపిణీ

బలిజిపేట: గంగాడలో కమ్యూనిటీ డెవెలెప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం బహుమతులు అందజేశారు. గ్రామంలోని ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు కమ్యూనిటి డెవెలెప్‌మెంట్ సొసైటీ నిర్వాహకులు ఆక్స్‌పర్డ్ డిక్షనరీలు, మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.

ప్రతి ఒక్కరికీ స్వాతంత్ర్య ఫలాలు చేరాలి

● ఆర్డీవో సుదర్శనదొర

పార్వతీపురం/టౌన్: ప్రతి ఒక్క పేదవాడికి స్వాతంత్ర్య ఫలాలు చేరాలని ఆర్డీవో బి.సుదర్శనదొర అన్నారు. మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యాలయ ఆవరణలో ఆర్డీవో సుందర్శనదొర జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ 250 సంవత్సరాలు భారతదేశ సంపదను దోచుకున్న బ్రిటీష్ వారి దాస్యశృంఖాల నుంచి విముక్తి చేయడానికి ఎందరో మహానుభావులు ప్రాణత్యాగాలు చేశారన్నారు. పార్వతీపురం డివిజన్‌లోని నిర్వహించిన విద్యార్థుల సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో 196 విద్యా సంస్థల్లో 5,113 ధ్రువ పత్రాలు మంజూరు చేసినట్టు చెప్పారు. రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో ఇప్పటి వరకు 4,840 దరఖాస్తులు స్వీకరించామన్నారు. డివిజన్‌లో 2,73,474 కార్డుదారులకు ఈ పాస్ విధానం ద్వారా నిత్యవసర సరకులు పంపిణీ చేసినట్టు చెప్పారు. అనంతరం పార్వతీపురం మండల కస్తూర్బా విద్యార్థులు వేసిన భరతమాత, అల్లూరి సీతారామరాజు తదితర వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏవో రామకృష్ణ, పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

బలిజిపేట: మండ లంలో స్వాతంత్ర్య వేడుక లు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాల యంలో జాతీయ పతాకా న్ని మండల అధ్యక్షురాలు పెంకి పార్వతి ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మి పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ, ఎంపీడీవో శ్రీరామ్రమూర్తి, ఏపీవో ఈశ్వరమ్మ పాల్గొన్నారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ వై.సింహాచలం జాతీయ పతాకం ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాల్లో జాతీయ పతాకం ఎగురవేసి వేడుకలు నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్సు పైన ఒక అభిమాని ఏర్పాటు చేసిన జాతీయ జెండా ప్రయాణికులను ఆకట్టుకుంది.


విచిత్ర వేషధారణ విద్యార్థులతో ఆర్డీవో సుదర్శనదొర

రెపె రెపలాడిన మువ్వన్నెల జెండా

సీతానగరం: మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ అప్పారావు జెండాను ఎగురవేశారు. అలాగే మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ బి.రామలక్ష్మి, పెదబోగిల పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కృష్ణవేణి, పెదంకలాం పీహెచ్‌సీ వద్ద వైద్యాధికారి మల్లికార్జునరావు జెండాను ఆవిష్కరించారు. ఆర్.వెంకంపేట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ రామకృష్ణ గ్లాసులను పంపిణీ చేశారు. ఎన్‌సీఎస్ చక్కెర కర్మాగారం వద్ద డైరక్టర్ (ఆపరేటర్) దీక్షితులు జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమాల్లో శ్రీరాములనాయుడు, వెంకటప్పలనాయుడు, వేణునాయుడు, అన్నంనాయుడు, మండల ప్రభుత్వ కార్యాలాయాల సిబ్బంది పాల్గొన్నారు.


బలిజిపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద పతాకం ఆవిష్కరిస్తున్న ఎంపీపీ


సీతానగరంలో జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ అప్పారావు

ప్రతిభకు ప్రశంసలు: ఐటీడీఏ పీవో నుంచి ప్రశంసా పత్రాలు అందుకుంటున్న ఉద్యోగులు



ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

ఒడిశా

పర్లాకిమిడి: గజపతి జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్లాకిమిడి గజపతి స్టేడియంలో ఎస్సీ, ఎస్టీ శాఖమంత్రి రమేష్‌చంద్ర మజ్జి జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన దేశ స్వాతంత్రోద్యమంలో మహనీయుల త్యాగాలు, రాష్ట్రానికి సేవలందించిన మహారాజా కృష్ణచంద్రగజపతి, గోపబంధుదాస్‌ల సేవలను గుర్తు చేశారు. ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అందిస్తూ దేశంలో అగ్రగామిగా ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో 8,500 ఆదివాసీ విద్యార్థులకు అన్ని రంగాల్లో ముందు ఉండేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. వివిధ పాఠశాలలకు చెందిన ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్, పోలీసులు కవాతు నిర్వహించగా గౌరవ వందనాన్ని స్వీకరించారు. నవోదయ, కేంద్రీయ విద్యాలయం, సరస్వతి విద్యాలయం విద్యార్థులు నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కలెక్టర్ సుధామ్సుమోహన్‌శామల్, ఇన్‌చార్జి ఎస్పీ ఇంతియాజ్‌అలం, ఎమ్మెల్యే సూర్యారావు పాల్గొన్నారు.



మంత్రి అరుఖ్‌కు వినతిపత్రం అందిస్తున్న పాత్రికేయులు

పాఠశాలల్లో...

జిల్లాలోని పాఠశాలల్లో స్వాతంత్ర్యదినోత్సవం ఘనంగా నిర్వహించారు. గుసాని సమితిలో దవిడిగాం యూపీ స్కూల్ విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది. పర్లాకిమిడి పట్టణంలో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు గాంధీ, నెహ్రూ, అబ్దుల్‌కలాం తదితర జాతీయ నాయకుల వేషధారణతో అలరించారు. బీజేపీ, కాంగ్రెస్ కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించారు.

రాయగడ జిల్లాలో...

రాయగడ: రాయగడ జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవం వాడవాడలా నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలలు, కార్మికసంస్థలు ప్రతినిధులు జాతీయజెండా ఆవిష్కరించారు.రాయగడ రవాణారంగ కార్యాలయంలో రవాణారంగ ప్రతినిధులు పతాకావిష్కరణ చేశారు. పాత్రికేయుల సంఘం కార్యాలయంతో సీనియర్ పాత్రికేయుడు నృసింగనాథ్ పాడి పతాకావిష్కరణ చేశారు. జీసీడీ మైదానంలో గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి బిక్రంకేసరి అర్కు పతాకావిష్కరణచేసి కేడేట్ల నుంచి గౌరవవందానాన్ని స్వీకరించారు.





గౌరవవందనం చేస్తున్న మంత్రి రమేష్‌చంద్రమజ్జి, విద్యార్థుల ప్రదర్శనలు

పాత్రికేయుల నిరసన

రాయగడ: రాయగడలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో పాత్రికేయులు నిరసన తెలిపారు. మంగళవారం స్థానిక జీసీడీ ఉన్నతపాఠశాల మైదానానికి వెళ్లిన పాత్రికేయులను పోలీసులు ప్రవేశ ద్వారం వద్ద అడ్డుకొన్నారు. లోపల ఉన్న పాత్రికేయులు కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు తీయవద్దని అధికారులు మైక్‌లో ప్రకటించడంతో పాత్రికేయులు మైదానం నుంచి బయటకు వచ్చి నిరసన తెలిపారు. దీంతో ఐజీసీ ఆర్‌కే నాయక్, సబ్ కలెక్టర్ ప్రబీర్‌కుమార్‌నాయక్‌లు పాత్రికేయులకు నచ్చజెప్పి ఆహ్వానించినా అక్కడ నుంచి వెళ్లిపోయారు. కాగా దీనిపై విచారణజరిపి వారంరోజుల్లో చర్యలు తీసుకుంటానని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బిక్రంకేసరిఅరుఖ్ హామీఇచ్చారు. పాత్రికేయులు సర్క్యూట్‌హౌస్‌లో మంత్రిని కలిసి తమకు జరిగిన అవమానం గురించి వివరించారు.

ఎస్పీ ఎలెవెన్ జట్టు విజయం



పోలీసులు, కలెక్టరేట్ సిబ్బంది క్రికెట్ మ్యాచ్

పర్లాకిమిడి: గజపతి స్టేడియంలో మంగళవారం కలెక్టర్, ఎస్పీ ఎలెవెన్ జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో ఎస్పీ ఎలెవెన్ జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసి న ఎస్పీ ఎలెవెన్ జట్టు పదిఓవర్లలో 81 పరుగులు చేయగా, కలెక్టర్ ఎలెవన్ జట్టు కూడా 81 పరుగులు చేయడంతో డ్రా అయ్యింది. దీంతో నిర్వాహకులు సూపర్ ఓవర్ నిర్వహించగా ఎస్పీ ఎలెవన్ జట్టు తొమ్మిదిపరుగులు చేయగా, కలెక్టర్ ఎలెవన్ జట్టు ఏడు పరుగులు చేయడంతో ఎస్పీ ఎలెవన్ జట్టు విజయం సాధించింది. కార్యక్రమంలో ఏడీఎం యువరాజ్‌పాండే, జిల్లా క్రీడాధికారి పాఢి, డీపీఆర్‌వో బీరంచిప్రదాన్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించండి


● గుమ్మా శాఖ ఆరోగ్యశాఖ డీఈ మంగళ్ బెహరా

పర్లాకిమిడి:పరిసరాల పరిశుభ్రత పాటింయి, దోమలను పారద్రోలాలని గుమ్మా శాఖ ఆరోగ్యశాఖ డీఈ మంగళ్ బెహరా పిలుపునిచ్చారు. గుమ్మా సమితి మునిసింగిలో ఆరోగ్య ఉపకేంద్రం వద్ద ఆరోగ్య గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా మంగళ్ బెహరా మలేరియా, డెంగ్యూ, డయేరియా తదితర వ్యాధులపై అవగాహన కల్పించారు. నీరునిల్వ ఉండకుండా చూసుకోవాలని, నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు గుడ్లు పెట్ట డం వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో డీపీవో మనోజ్‌కుమార్, ఏఎన్‌ఎం సరస్వతి పాల్గొన్నారు.

ఢిల్లీ తరహాలో పంద్రాగస్టు వేడుకలు

ఒడిశా రాష్ట్ర చరిత్రలో ప్రప్రథమం

సాలూరు రూరల్: ఒడిశా రాష్ట్ర చరిత్రలో ప్రప్రథమంగా కోరాపుట్ జిల్లా జయపురంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. సబ్‌కలెక్టర్ చక్రవర్తి సింగ్ రాథోడ్ ఆధ్వర్యంలో ఢిల్లీ తరహాలో కార్యక్రమం చేపట్టారు. జయపురంలో మెయిన్‌రోడ్డుపై వివిధ బృందాలు పరేడ్ నిర్వహించాయి. పరేడ్‌లో హిజ్రాల బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జయపురంలో ఉన్న హిజ్రాలను ఒక చోట చేర్చి సబ్ కలెక్టర్ చక్రవర్తి సింగ్ రాథోడ్ వారికి సెక్యూరిటీ గార్డులుగా శిక్షణనిప్పించారు. వారిని వివిధ సంస్థలు, షాపుల వద్ద సెక్యూరిటీ గార్డులుగా నియమించుకోవాలని కోరారు. ఈ మేరకు వారికి ఉపాధి లభించింది. పరేడ్‌లో శకటాలు సైతం పాల్గొన్నాయి. తెలుగు సిటీ బాలికోన్నత పాఠశాల విద్యార్థునులు రూపొందించిన 1962 నాటి భారత్ శకటం ఆకట్టుకున్నది. స్వచ్ఛ భారత్‌ను పటిష్ఠంగా అమలు చేస్తున్న మున్సిపాలిటీకి తొలి బహుమతిని అందజేశారు. పరేడ్, జెండా ఆవిష్కరణ, బహుమతి ప్రదానం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించడానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆహుతులకు వ్యాపార సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు అల్పాహారం, తేనీరు, మజ్జిగ తదితర వాటిని అందించారు. వేడుకలను ఘనంగా నిర్వహించిన సబ్ కలెక్టర్‌ను అంతా అభినందించారు. కార్యక్రమంలో ఎస్‌డీసీవో కేకే సేనాపతి పాల్గొన్నారు.





పరేడ్‌లో పాల్గొన్న సబ్ కలెక్టర్ చక్రవర్తి సింగ్ రాథోడ్, ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన హిజ్రాలు

నిజాయితీగా విధులు నిర్వహించండి



జెండా ఎగురవేసి వందనం చేస్తున్న ప్రిన్సిపాల్ శిఖామణి

విజయనగరం క్రైం: పోలీసు శిక్షణా కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ రాజశిఖామణి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్క పోలీసు ఉద్యోగి తమకు అప్పగించిన విధులను నిజాయితీతో సక్రమంగా నిర్వహించినట్లయితే దేశం మరింత పురోగభివృద్ధి సాధిస్తుందన్నారు. ప్రస్తుతం శిక్షణలో ఉన్న 416 మంది మహిళలు, 190 మంది పురుషులు తొమ్మిది నెలల శిక్షణా కాలంలో గురువులు చెప్పిన విషయాలు శ్రద్ధగా ఆలకించి వృత్తి నైపుణ్యతను, సమయస్ఫూర్తిని పెంచుకోవాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సమాజంలో నెలకొంటున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని విధి నిర్వహణలో సవాళ్లను ధీటుగా ఎదుర్కోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్తిరాజు, డీఎస్పీలు పవన్ కుమార్, భాస్కరరావు, అస్మాపరహీన్‌తో పాటు అధికారులు, సిబ్బంది, శిక్షణార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపర్చిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఆర్టీసీ బస్సులో గుర్తుతెలియని వ్యక్తి మృతి

● విజయనగరంలో బస్సెక్కిన ప్రయాణికుడు



బస్సులో ఉన్న మృతదేహం

సింహాచలం, (విశాఖపట్నం), ఆగస్టు 15 : విజయనగరం నుంచి సింహాచలం వస్తున్న ఆర్టీసీ బస్సులో గుర్తు తెలియని ప్రయాణికుడు మృతి చెందారు. వివరాలిలా ఉన్నాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు విజయనగరంలో పల్లెవెలుగు బస్సు ఎక్కిన గుర్తుతెలియని వ్యక్తి (58) సింహాచలానికి టికెట్టు తీసుకుని వెనుకసీటులో కూర్చున్నాడు. బస్సు సింహాచలం సమీపంలోని అడివివరం కూడలికి చేరుకునే సరికి అతడికి వెక్కిళ్లు మొదలై అంతలోనే స్పృహ తప్పారు. బస్సు కండక్టర్, తోటి ప్రయాణికులు వెంటనే 108కు సమాచారం అందించారు. బస్సు సింహాచలం బస్సుస్టేషన్‌కు చేరుకున్న అనంతరం 108 సిబ్బంది పరిశీలించి అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. బస్సు సిబ్బంది ఆర్టీసీ అధికారులు, గోపాలపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు.


జెండా ఎగురవేస్తున్న యువత

భైరవకొండపై జెండా రెపరెపలు

1000 అడుగుల ఎత్తులో ఎగురవేసిన యువకులు

కొత్తవలస రూరల్ : చింతలపాలెం సమీపంలోని సుమారు 1000 అడుగుల ఎత్తులో ఉన్న భైరవకొండపై మంగళవారం గ్రామస్థులు స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అక్కడ జెండా ఎగురవేసి తమ దేశభక్తిని చాటుకున్నారు. గ్రామ ఉప సర్పంచ్ మాకెన సీతారామ పాత్రుడు(నవీన్), చీపుర్ల నూకరాజు జెండాను ఆవిష్కరించారు. ఈ కొండపై 27 ఏళ్లుగా గ్రామస్థులు జెండాను ఎగుర వేస్తున్నారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన 70 మంది యువకులు పాల్గొన్నారు.

జగన్ ఉన్మాది

- ఆయనతో ప్రజలకు ఇబ్బందే
- 2019 ఎన్నికల్లో టీడీపీదే విజయం
- రాష్ట్ర మంత్రి గంటా

విజయనగరం టౌన్: ప్రతిపక్ష నేత జగన్ ప్రవర్తన, మాట తీరు ఉన్మాదిని తలపిస్తోందని రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. దుప్పాడ రోడ్డులో నిర్వహిస్తున్న టీడీపీ శిక్షణ శిబిరాలను ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి ఉన్మాదులకు అవకాశం ఇస్తే, ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి వస్తుందన్నారు. జగన్ వైఖరిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ మూడేళ్లలో ప్రభుత్వం ఎన్నో బృహత్తర పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. విభజనానంతరం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా, సంక్షేమ పథకాల అమలు విషయంలో వెనకడుగు వేయలేదన్నారు. రానున్న రెండేళ్లలో మరిన్ని పథకాల అమలుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. 2019 ఎన్నికల్లో టీడీపీ మళ్లీ గెలిచేటట్టు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టరు కేఏ నాయుడు, ఎమ్మెల్యే గుమ్మిడి సంధ్యారాణి, ఉత్తరాంధ్ర శిక్షణ కార్యక్రమాల ఇన్‌చార్జి కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.


కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న మంత్రి గంటా

అభివృద్ధిలో ఆంధ్రా దూసుకుపోతోంది

విజయనగరం టౌన్: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో దూసుకుపోతోందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి గంటా శ్రీనివాస రావు చెప్పారు. మంగళవారం విజయనగరం వచ్చిన ఆయన జడ్పీ అతిథిగృహంలో విలేఖరులతో మాట్లాడారు. విభజనానంతరం ఎన్నో ఆర్థిక కష్టాలు ఉన్నా, సీఎం చంద్రబాబు ముందుచూపుతో వెళ్తున్నారన్నారు. సంక్షేమ రంగాన్ని కూడా పరుగులు పెట్టిస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రైతులకు రుణమాఫీ, పెన్షన్ పెంపుదల కష్టంతో కూడు కున్నా కొనసాగిస్తున్నామన్నారు. విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదన్నారు. విద్యా పరంగా పలు సంస్కరణలు ప్రవేశపెట్టామన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ, పేదవారికి సైతం కార్పోరేట్ వైద్యం అం దిస్తున్న ఘనత ప్రభుత్వానికే దక్కుతుంద న్నారు. వైసీపీ అధినేత జగన్ మానసిక స్థితి బాగా లేదన్నారు. ఇదే పరిస్థితి ఉంటే 2019 ఎన్నికల్లో వైసీపీకి మరింత కష్టాలు ఎదురు కానున్నాయన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరూ మాట్లాడ లేని భాషలో మాట్లాడుతున్నారంటే ఆయన మానసిక పరిస్థితిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.

తిరగబడిన జాతీయ పతాకం

సాలూరు : పంద్రాగస్టు సందర్భంగా మున్సిపల్ ఆఫీసు ఆవరణలో ఎగురవేసిన జాతీయ జెండా తిరగబడింది. కాషాయ రంగు పైకి ఉండాలి. అయితే అది కిందికి వైపునకు వచ్చింది. ఈవిషయాన్ని గమనించిన అధికారులు వెంటనే భవనం పైకి ఎక్కి జాతీయ జెండాను నిబంధనల ప్రకారం కట్టి ఎగురవేశారు.


సాలూరు మున్సిపల్ ఆఫీసు వద్ద తలకిందులైన జెండా

ఘటికుడే


హైదరాబాద్‌లో గణేష్‌ను అరెస్టు చేసిన పోలీసులు (ఫైల్) వృత్తంలో గణేష్

- గణేష్ మహా ముదురు
- వివాదాలకు చిరునామా
- కుల వివాదాన్ని నెట్టుకు వస్తున్న వైనం
- ఏసీబీ కేసున్నా త్వరగా పోస్టింగ్
- మెడికల్ లీవ్ పేరుతో విధులకు గైర్హాజరు

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

విశాఖ భూ కుంభకోణంలో కీలక పాత్రధారిగా సిట్ అనుమానిస్తున్న గేదెల గణేష్ అనేక వివాదాలను నెట్టుకు వస్తున్న ఘనుడు. ఈయన విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల విభాగంలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. ప్రస్తుతం మెడికల్ లీవ్ పేరుతో విధులకు గైర్హాజరవుతున్నారు. ఆరోగ్య కారణాల రీత్యా 45 రోజులు సెలవు కావాలని సూపరింటెండెంట్‌ను కోరినప్పటికీ అందుకు సంబంధించిన మెడికల్ ఆధారాలేవీ సమర్పించలేదు. దీంతో జీతాన్ని కూడా నిలుపు చేశారు. విశాఖ భూ కుంభకోణంలో తాజాగా ఈయనను హైదరాబాద్‌లో పోలీసులు అరెస్టు చేశారు. 1980-81 బ్యాచ్‌కు చెందిన ఈయన విజయనగరం జిల్లాలోని కొమరాడ, మెరకముడిదాం తదితర మండలాల్లో పనిచేశారు. విశాఖ జిల్లాలో ఎక్కువ కాలం పనిచేశారు. ఇక్కడ పనిచేసిన కాలంలో రికార్డుల ట్యాంపరింగ్, ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తుల పేరున మార్పు, రెవెన్యూ రికార్డుల తారుమారు వంటి అనేక అక్రమాలకు పాల్పడ్డట్టు సిట్ అధికారులు గుర్తించినట్టు సమాచారం. దీంతో ఈయన అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఈయన ఎస్టీ కుల ధ్రువీకరణపైనా ప్రస్తుతం వివాదం నడుస్తోంది. దీనిని కూడా నెట్టుకువచ్చేవిధంగా స్థానిక గిరిజన నాయకులను మేనేజ్ చేయడంలో సిద్ధహస్తుడు. దీంతోనే కొన్నేళ్లుగా కేసు నడుస్తున్నా అది పరిష్కారం కావడం లేదని సమాచారం. ఉద్యోగ సర్వీస్ పూర్తయ్యేవరకు కేస నడిచేలా చేయడంలో నేర్పరి అంటూ ఆయన స్వగ్రామం మొండెంఖల్‌లో వినిపిస్తోంది. భూముల కుంభకోణంలో, రికార్డుల ట్యాంపరింగ్‌లో, తహసీల్దార్ల సంతకాల ఫోర్జరీలో ఇలా రెవెన్యూలో ఈయన చేయగలిగే జిమ్మిక్కులు ఎవరూ చేయలేరన్న పేరు గడించారు. మూడేళ్ల క్రితం ఏసీబీ వలలో చిక్కుకుని సస్పెండ్ అయ్యారు. అనంతరం ఉన్నతాధికారులను మేనేజ్ చేసుకుని సొంత జిల్లా విజయనగరంలోని సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల విభాగంలో పోస్టింగ్ వేయించుకున్నారు. అది కూడా తన సొంత మండల పరిధిలోని పార్వతీపురం డివిజన్‌లో వేయించుకోవడం కొసమెరుపు. భూ మాయ ద్వారా ఏర్పడ్డ ఉన్నత పదవుల్లోని వ్యక్తులు, ఉన్నత అధికారుల పరిచయాలలు త్వరగా రీపోస్టింగ్‌కు సహకరించినట్టు భోగట్టా.

ఈయన ఉన్నతాధికారులపై దాడికి దిగేందుకు వెనుకాడరన్న పేరుంది. విధుల నిర్వహణలో అడ్డు తగిలేవారిపై ఎదురు దాడికి దిగి, వారిని దారిలోకి తీసుకురావడంలో కూడా నేర్పరన్న పేరుంది. ఉన్నతాధికారులన్న భయం కూడా లేకుండా వారిని లొంగదీసుకుని పనులు కానిచ్చేస్తాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేసిన జీటీ మోహన్‌పై గతంలో రెవెన్యూ క్రీడల సందర్భంలో దాడికి దిగినట్టు రెవెన్యూ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఆర్డీవోగా పనిచేసిన ఎద్దు సత్యనారాయణపైనా ఎదురు తిరిగి తన పనులకు అడ్డులేకుండా తన తోవకు తెచ్చుకున్నారన్న ఆరోపణలున్నాయి. ఇలా సామదాన భేద దండోపాయాలను వినియోగించి ఉన్నతాధికారులను చెప్పుచేతల్లోకి తెచ్చుకోవడంలో సిద్ధహస్తుడు. తద్వారా రెవెన్యూ రికార్డులను తారుమారు చేయటమే పనిగా పెట్టుకున్న ఘటికుడు. ఒక వేళ తన దారికి రాని, మాట వినని అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసేందుకు కూడా వెనుకాడని అధికారిగా పేరుపడ్డారు. ఏది ఏమైనా విశాఖ భూ కుంభకోణంలో మజ్జి శంకరరావు అనే తహసీల్దార్‌తో చేతులు కలిపి చేసిన అరాచకాలు ఇప్పుడు ఆయన కొంప ముంచుతున్నాయి.


కురుస్తున్న వర్షం

సాలూరులో..కుండపోత

- జలమయమైన రోడ్లు
- పొంగి రహదారులపై ప్రవహించిన కాలువలు

సాలూరు : సాలూరులో మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఏడు గంటలకు ప్రారంభమైన వర్షం.. గంట పాటు ఎడతెరిపి లేకుండా కురిసింది. కుండపోత వర్షంతో రోడ్లు పూర్తిగా జలమయమయ్యాయి. వర్షపు నీరు మురుగు కాలువల ద్వారా పొంగి ప్రవహించింది. చినబజార్ పూర్తిగా జలమయమై చెరువును తలపించింది. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కాలువలోని చెత్త అంతా రోడ్డుపైకి వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రధాన రహదారి, చిన్నబజార్, కోట వీధి, శివాజీ రోడ్డు, రాజీవ్ జంక్షన్‌లో మురుగు కాలువల నీరు రోడ్డుపైకి నదిలా ప్రవహించింది. ఐదు సెంటిమీటర్ల పైబడి వర్షం కురిసినట్టు అధికారులు అంచనా వేస్తున్నారు.


వర్షపునీటితో చెరువులా మారిన చిన్నబజార్ రోడ్డు

మురిసిన మువ్వన్నెలు

జిల్లా కేంద్రం పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా పోలీసు కవాతు, విద్యార్థుల సాంస్కృతిక, వివిధ శాఖల శకటాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పోలీసు జాగిలాలు చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయి.

- అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవం
- ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి గంటా శ్రీనివాస్
- ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు


మొదటి బహుమతి పొందిన సర్వశిక్షాఅభియాన్ శకటం


ద్వితీయ బహుమతి పొందిన ఐసీడీఎస్ శకటం


తృతీయ బహుమతి పొందిన పశుసంవర్ధక శాఖ శకటం


పోలీసు జాగిలాల విన్యాసం...


శార్వాణి స్కూల్ విద్యార్థుల ప్రదర్శన


సెయింట్ జోసెఫ్‌స్కూల్ విద్యార్థుల నృత్యం


ప్రదర్శనలు తిలకిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, జిల్లా ప్రజలు



కార్యక్రమాన్ని తిలకిస్తున్న కలెక్టర్ సతీమణి, తదితరులు


విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన


ప్రదర్శనలను వీక్షిస్తున్న మంత్రి గంటా, కలెక్టర్ వివేక్‌యాదవ్, తదితరులు


ఫొటో ప్రదర్శన తిలకిస్తున్న మంత్రి గంటా


ట్రై సైకిళ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం


హాజరైన పోలీసు అధికారులు, తదితరులు



ఆకట్టుకున్న జాగిలాలు

విజయనగరం (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య దినోత్సవ సంబరాల్లో పోలీసు జాగిలాల (ట్రైనింగ్ పొందిన కుక్కలు) ప్రదర్శన ఆకుట్టుకున్నాయి. వివిధ నేర విభాగాలకు చెందిన విన్యాసాలతో అలరించాయి. వీణా అనే జాగిలం మంత్రి గంటా శ్రీనివాసరావుకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి సెల్యూట్ చేసింది. అనంతరం మిగతా నాలుగు జాగిలాలు బాంబ్ తనిఖీ, వీఐపీ తనిఖీ, వాహనాల తనిఖీ, సూట్‌కేసుల్లో అమర్చిన ఎలక్ట్రానిక్ పరికరాలు గుర్తించుట, దొంగతనం చేసిన వ్యక్తిని పట్టుకోవడం తదితర విన్యాసాలతో ఆకట్టుకున్నాయి.








బాడంగి హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శన



వివిధ పాఠశాలల విద్యార్థుల ప్రదర్శనలు


డ్రోన్ కెమెరాతో నిఘా...




ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తున్న మంత్రి గంటా

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

విజయనగరం (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య వేడుకలు పురస్కరించుకుని విజయనగరం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. వీటిలో ఏపీఎస్‌డబ్ల్యూఆర్ బాడంగి విద్యార్థుల నృత్యాలు నెమలి, పడవ, పిరంగి, గోపురం, జాతీయ పతాకం వంటి ప్రదర్శనకు మొదటి బహుమతి లభించింది. ఏపీ మోడల్ స్కూల్ గంట్యాడ విద్యార్థుల యూనివర్సల్ బ్రదర్‌హుడ్ ప్రదర్శన ద్వితీయ బహుమతి, పోలీసు వెల్‌ఫేర్ శార్వాణి స్కూల్ విద్యార్థుల బాలలం మేము అనే నృత్యరూపకానికి తృతీయ బహుమతి లభించింది. వీరితోపాటు కేజీబీవీ కుమరాం, జామి మండలం స్కూల్ విద్యార్థుల ఇండియా వాల్‌సాంగ్, పోర్టుసిటీ స్కూల్ జైహో హిందీసాంగ్, చీపురుపల్లి ఏపీఆర్‌ఎస్ విద్యార్థుల బాలగోపాల తరంగం కూచిపూడి ప్రదర్శన, విజయనగరం సెయింట్ మేరీస్ ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు మనదేశం భారతదేశం నృత్య ప్రదర్శన చేశారు. ముందుగా ఆర్‌సిఎం సెయింట్ ఆంధోని హైస్కూల్, సెయింట్‌జోసెఫ్, సెయింట్ మేరీ హైస్కూల్, ఎంపీఎల్ హైస్కూల్ కంటోన్మెంట్ విద్యార్థులు కలిసి మొత్తం 1000 మంది విద్యార్థులతో భారత త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తూ మాక్‌డ్రిల్ నిర్వహించారు.


అమరావతి అక్షరమాలతో విద్యార్థినులు ప్రదర్శన



ఆంధ్రజ్యోతి కార్యాలయంలో..

ఎచ్చెర్ల : ఎచ్చెర్లలోని ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత ఎడిషన్ ఇన్‌చార్జి పూడి రాజేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నాటి త్యాగమూర్తుల ఫలితంగానే నేడు స్వేచ్ఛగా బతకగలుగుతున్నామన్నారు. సమాజాభివృద్ధిలో అందరూ భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్ కె.ఉమామహేశ్వరరావు, అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ పి.అనంతకుమార్, ఏసీవో శివున్నాయుడు, ఎడిటోరియల్ అసిస్టెంట్ లక్ష్మణరావు, ఉప సంపాదకులు సంతోష్, గణేష్, టీవీ రమణ, శర్మ, రవికుమార్, గుహానంద్, బి.రామారావు, టెక్నికల్ ఇన్‌చార్జి వెంకటేష్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.




పోలీసు కవాతు

బహిరంగ మలవిసర్జన రహిత

జిల్లాగా తీర్చిదిద్దండి

● కలెక్టర్ వివేక్‌యాదవ్ ● కలెక్టరేట్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

విజయనగరం (ఆంధ్రజ్యోతి): 2018 నాటికి బహిరంగ మలవిసర్జర రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ అన్నారు. అవినీతి రహిత, సమర్థవంతమైన పరిపాలనను అందించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యసాధనకు కృషిచేసిన సమరయోధుల సేవలను మననం చేసుకోవాలన్నారు. ప్రజల కోసం అధికారులు పనిచేయాల్సివుందని చెప్పారు. జిల్లాలో మాతా శిశువు మరణాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని తగ్గించేందుకు ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేసేలా చూడాలన్నారు. రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం ద్వారా జిల్లాలో భూసంబంధ సమస్యలు సత్వరమే పరిష్కరిస్తున్నామని తెలిపారు. అక్టోబరు 2 నాటికి 330 గ్రామ పంచాయతీలను ఓడీఎఫ్‌లుగా తీర్చిదిద్దాలన్నారు. నిర్దేశించిన 1.25 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల లక్ష్యాన్ని పూర్తి చేయడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జేసీ శ్రీకేశ్‌బి లఠ్కర్, జేసీ2 నాగేశ్వరరావు, కలెక్టరేట్ ఏవో రమణమూర్తి, డీఈవో అరుణ కుమారి, కలెక్టరేట్‌లోని పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వివేక్‌యాదవ్



కలెక్టరేట్‌లోని జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది



జడ్పీ కార్యాలయంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి

జడ్పీలో జెండా పండుగ

విజయనగరం టౌన్: జడ్పీ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జడ్పీ నిధులతో జిల్లాలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న దేశంగా వున్న భారతదేశం అభివృద్ధి చెందిన దేశం సరసన చేర్చేందుకు మోదీ కృషి చేస్తున్నారన్నారు. విభజనానంతరం ఆర్థిక కష్టాలతో వున్న ఆంధ్రప్రదేశ్‌ను తన విజన్ ద్వారా రాష్ట్రాన్ని చంద్రబాబు ముందుకుతీసుకువెళుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బలగం కృష్ణమూర్తి నాయుడు, సీఈవో అనిత, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

చింతలవలస ఐదో బెటాలియన్‌లో...

డెంకాడ:చింతలవలస ఐదో బెటాలియన్‌లో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి కమాండెంట్ జీవీ ప్రభాకరరావు, ఎంపీపీ కంది చంద్రశేఖర్, జడ్పీటీసీ సభ్యుడు పతివాడ అప్పలనారాయణ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

పోలీసులు బాధ్యతగా మెలగాలి

● ఎస్పీ పాలరాజు

విజయనగరం క్రైం:జిల్లా పోలీసు కార్యాలయం, జిల్లా ఆర్మడ్ రిజర్వుడు విభాగాలలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎస్పీ పాలరాజు ముఖ్య అతిథిగా హాజరై సాయుధ బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందరంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు బాధ్యతగా మెలగాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ ఏ.వి.రమణ, ఏఆర్ డిఎస్పీ హనుమంతు, ఆర్ఐలు అప్పారావు, శ్రీహరిరావు, గురునాధరావు, రామకృష్ణ, శంకరరావుతో పాటు కార్యాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

పోలీసు సంక్షేమ పాఠశాలలో..

విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఎస్పీ జి.పాలరాజు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కంటోన్మెంట్‌లోని శార్వాణి పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎంతో మంది మహాత్ముల ప్రాణత్యాగాలతో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో విద్యార్థులు నిర్వహించిన ఫ్యాన్సీడ్రస్ కాంపిటేషన్ ఆహుతులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల చైర్‌పర్సన్ లావణ్య పాలరాజు, ఎస్‌బీ సీఐ రఘుశ్రీనివాస్, ఆర్ఐలు అప్పారావు, శ్రీహరిరావు, గుర్నాధరావు, రామకృష్ణ, లక్ష్మితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎస్పీ, పోలీసు అధికారులు

అభివృద్ధే లక్ష్యంగా సాగుదాం

●ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ

పార్వతీపురం/టౌన్: అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుదామని ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఐటీడీఏ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పీవో మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని ఏజెన్సీ గ్రామాల్లోని గిరిజనుల అభివృద్ధికి ఐటీడీఏ పనిచేస్తుందన్నారు. గిరిజన యువత ఉన్నత లక్ష్యాలను చేరుకొనేందుకు ఉత్తమ విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో రహదారులు, మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నామని చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలాన్ని నేడు అనుభవిస్తున్నామన్నారు. సమసమాజ స్థాపనలో మహాత్మాగాంధీ, బీఆర్ అంబేద్కర్ వంటి మహనీయులు ముఖ్య పాత్ర పోషించారని తెలిపారు. రాజ్యాంగంలోని ఆశయాలకు అనుగుణంగా దళిత, గిరిజన వర్గాల సంక్షేమానికి 1978 నుంచి ప్రత్యేక ఉప ప్రణాళికలును ప్రభుత్వం రూపొందించిందని చెప్పారు. ఉప ప్రణాళికలను చట్టబద్ధత కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2013లో చట్టం చేసిందని చెప్పారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో 55 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, 16 పోస్టు మెట్రిక్ హాస్టల్స్, 399 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, 11గురుకుల పాఠశాలలు ఉన్నాయన్నారు. ఈ పాఠశాలల్లో 25,027 మంది విద్యార్థినీ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. 55ఆశ్రమ పాఠశాలలకు 5146 దోమతెరలు పంపిణీ చేశామని, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కింద 5007 మంది విద్యార్థులకు రూ.697.31 లక్షలు, గిరిపుత్రిక కళ్యాణ పథకం ద్వారా 87మంది గిరిజన యువతులకు ఒక్కొక్కరికి రూ.50వేలు చొప్పున రూ.43.50 లక్షలు,ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం కింద 280 మందికి రూ.3.50 లక్షలు మంజూరు చేశామన్నారు. శుద్ధజల సరఫరాకుగాను రూ.86.94 లక్షల ఖర్చుతో 46 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో 46 ఆర్‌వో ప్లాంట్లను నెలకొల్పినట్లు చెప్పారు.



పార్వతీపురం ఐటీడీఏలోని స్వాతంత్ర్య వేడుకల్లో మాట్లాడుతున్న పీవో లక్ష్మీశ

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు చేసిన నృత్యాలు, పిరమిడ్లు, ఆత్మ రక్షణ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







స్వాతంత్ర్య వేడుకల్లో నృత్య ప్రదర్శన ఇస్తున్న గిరిజన విద్యార్థినులు, మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న పీవో, తదితరులు



జెండా ఎగురవేస్తున్న జడ్పీ గిరిధర్

మహానుభావుల త్యాగఫలమే స్వాతంత్ర్యం

● జిల్లా ప్రధాన జడ్జి గిరిధర్

విజయనగరం లీగల్: ఎందరో మహానుభావుల త్యాగఫలం వల్లే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని జిల్లా ప్రధాన జడ్జి ఆలపాటి గిరిధర్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో పహారా కాస్తున్న ఎందరో సైనికుల త్యాగాల వల్లే మనం ప్రశాంతంగా ఉంటున్నామన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు వెంకటేశ్వరరావు, వై.హేమలత, సీనియర్ సివిల్ జడ్జిలు కేవీ రాంబాబు, సాధుబాబు, మురళీకృష్ణ, లక్ష్మీరాజ్యం, అబ్దుల్ షరీఫ్, హరిబాబు, బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు తమ్మన్నశెట్టి న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు ఇనుగంటి సురేష్, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు న్యాయ శాఖ సిబ్బంది హాజరయ్యారు.

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా
F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో అయిదో అక్షరం E
అపసవ్య దిశలో అయిదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : --------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
16 1 18 20 14 15 18 3 18 5 1 20 15 18
P A R T N E R C R E A T O R
-1 +1 -2 +1 -3 +1 -4 -1 +1 -2 +1 -3 +1 -4
O B P U K F N B S C B Q P N
15 2 16 21 11 6 14 2 19 3 2 17 16 4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: --------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాసారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:
1 2 3 4 5 6 — 6 4 2 1 3 5
C O U S I N — N S O C U I
1 2 3 4 5 6 — 6 4 2 1 3 5
R E A S O N — N S E R A O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇపుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇపుడు KING పదం TMRP గా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇపుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
19 13 9 12 5 — 12 1 21 7 8
S M I L E — L A U G H
+1 +2 +3 +4 +5 — +1 +2 +3 +4 +5
T O L P J — M C X K M
20 15 12 16 10 — 13 3 24 11 13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:
9 3 5 — 2 9 7
I C E — B I G
-1 -2 -3 — -1 -2 -3
H A B — A G D
8 1 2 — 1 7 4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
20 1 2 12 5 — 3 8 1 9 18
T A B L E — C H A I R
+1 +3 +5 +7+9 — +1 +3 +5 +7+9
U D G S N — D K F P A
21 4 7 19 14 — 4 11 6 16 27
గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3
సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : -------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: 11^2 + 11 = 121 + 11 = 132 అలాగే 14^2 + 14 = 196 + 14 = 210

3. **20:44:: 35: ---------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: --------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం 5^3 - 5 = 125 - 5= 120 అలాగే 8^3 - 8= 512 - 8 = 504

5. **3:27 :: 5: --------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ----------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : ----------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే 4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - స్పోర్ట్స్ ట్రైనీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయిల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడిబిఎంతోపాటు పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్

3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు

4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్

5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లిక్ల కు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమావేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు

7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్

8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949

11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65

12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని

13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్

14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్


15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం

16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8

18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం

19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం



కొమ్ము సుందర్‌రాజు

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం

21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)

23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్పించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ

25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)

26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) ఆర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ

28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ

30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24

32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002

33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ

35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ

36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)

37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)

38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ

39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)

40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ

41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ

42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)

43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ

44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ

45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ

46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ

47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు పరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్

49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్

50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి
3) సి	11) సి	19) డి	27) సి	36) సి	45) ఎ
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ
			33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- **నాన్ టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 54**
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 173**
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

రేపటి నుంచి ఉద్యాన విద్యార్థులకు కౌన్సెలింగ్

ఉల్లిభద్ర (గరుగుబిల్లి): ఉద్యానవన కళాశాలలో ప్రవేశానికి గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 17వ తేదీ నుంచి 23 వరకు మొదటి కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యానవన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ బి.ప్రసన్నకుమార్ తెలిపారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గతంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు ర్యాంకును పరిశీలించుకోవాలన్నారు. సంబంధిత వెబ్‌సైట్‌లో ర్యాంకులను పొందుపర్చినట్టు చెప్పారు. కేటగిరీ వారీగా ర్యాంకులు పొందిన వారికి లాన్‌ఫాయ్ గుంటూరులో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ప్రాంగణంలో కౌన్సెలింగ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నిండుగా జెండా పండుగ

వాడవాడలా ఎగిరిన మువ్వన్నెల జెండా

కురుపాం: స్థానిక ఆదర్శ పాఠశాలలో ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఆనిమ ఇందిరాకుమారి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సూర్యకళ, మార్కెట్ యార్డులో ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్‌కుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ శెట్టి పద్మావతి, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పువ్వల పద్మావతి, ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ చైర్మన్ బండి రాజు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వి.బాలాజీరావు, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ అంధవరపు కోటేశ్వరరావు, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆదినారాయణ, అటవీశాఖ కార్యాలయంలో రేంజర్ మురళీకృష్ణ జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆటల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పైడితల్లి, వైస్ ఎంపీపీ వి.కృష్ణ, కురుపాం ఉప సర్పంచ్ కె.గౌరీశంకరరావు, డాక్టర్ పద్మావతి, పాఠశాల కమిటీ చైర్మన్ నెల్లి శ్రీనివాసరావు, కురుపాం అభివృద్ధి కమిటీ కార్యదర్శి బెహర దివకరేశ్వరరావు, వైసీపీ నాయకులు శెట్టి నాగేశ్వరరావు, పాఠశాల హెచ్ఎం జయరాజ్, టీడీపీ నాయకులు షేక్ సాదుల్లాబాషా, సీహెచ్ వెంకటరావు, బలగ రామకృష్ణ, పువ్వల సత్యనారాయణ, జీవీ రమణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఐవీ ప్రసాద్‌లాల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులకు భోజనాలు ఏర్పాటు చేశారు.

స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో న్యాయమూర్తి జి.గంగరాజు జాతీయ జండాను ఎగురవేశారు. నీలకంఠాపురం, మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జాతీయ జండాల ఎగుర వేశారు. నీలకంఠాపురంలోని బాలికలు, బాలుర వసతి గృహాల్లో, ధర్మలక్ష్మీపురం, జి.శివడ, మొండెంఖల్, ఉదయపురం, టొంపలపాడు, పొడి కేవీకే పాఠశాలల్లో జాతీయ జండాలు ఎగురవేశారు.

వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో మండలాధ్యక్షురాలు తాడంగి సాయమ్మ, మండల రెవెన్యూ కార్యాలయంలో ఎల్విన్‌పేట సర్పంచ్ మండంగి రమణ, గిరిజన సంక్షేమ డిప్యూటీ ఇంజినీరింగ్ కార్యాలయంలో డీఈ టి.మోహనరావు, ఎల్విన్‌పేట పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఎస్.రాము, గిరిజన సహకార సంస్థ కార్యాలయంలో మేనేజర్ రమణ, గుమ్మలక్ష్మీపురం పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ బొత్తాడ శంకరరావు, వర్తక సంఘం కార్యాలయంలో వర్తక సంఘం అధ్యక్షుడు బుడంకాయల ఆనంద్, ఉన్నత పాఠశాలలో సర్పంచ్ బి.శంకరరావు త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. పీటీజీ జూనియర్ కళాశాల, పీటీజీ బాలికల గురుకుల పాఠశాల, బాలుర జూనియర్ కళాశాల, బాలుర గురుకుల పాఠశాలల్లో ఆయా ప్రిన్సిపాల్స్ జెండాలను ఎగురవేశారు.

గరుగుబిల్లి: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీపీ జి.ఉషాసరస్వతి, జడ్పీటీసీ అక్కేన జగదీశ్వరి, వైస్ ఎంపీపీ ద్వారపురెడ్డి ధనుంజయరావు, తహసీల్దార్ సీహెచ్ రాధాకృష్ణమూర్తి, ఎంపీడీవో జి.పార్వతి జెండాను ఆవిష్కరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చైర్మన్ పి.పూర్ణచంద్రరావు, వైద్యులు ఆర్‌వీ రేవతి, బొత్స శ్రీరాములునాయుడు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఎస్.హరిబాబునాయుడు, డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యానవన కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ బి.ప్రసన్నకుమార్, జట్టు సంస్థలో డాక్టర్ డొల్లు పారినాయుడు, శాఖా గ్రంథాలయంలో నిర్వాహకులు నల్ల మధుసూదనరావు, గ్రామీణ వికాస బ్యాంకులో మేనేజర్ కె.ప్రకాశరావు, పెద్దూరులో సర్పంచ్ భోగి పార్వతి, మాజీ ఎంపీపీ మర్రాపు పురుషోత్తంనాయుడు, సింహాచలం జెండాలను ఆవిష్కరించారు. శ్రీసాయి నికేతన్ పాఠశాలలో ప్రిన్సిపాల్ మధుసూదనరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఎన్.నాగభూషణరావు, ఆర్ఐ పి.శ్రీనివాసరావు, సీనియర్ సహాయకులు ఎస్.తిరుపతినాయుడు, జి.రమేష్‌బాబు, ఏఎస్ఐ ఆర్ఐ.సత్యంనాయుడు పాల్గొన్నారు.

కొమరాడ: మండలంలో దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో మండలాధ్యక్షురాలు నంగిరెడ్డి ప్రియాంక జెండాను ఎగురవేశారు. ఇన్‌చార్జి తహసీల్దార్ ఆవాల సూర్యనారాయణ, శ్రీనివాసరావు, జి.సుదర్శనరావు, ఎన్.మధుసూదనరావు, మరడాన సూరపునాయుడు, వైస్ ఎంపీపీ ముప్పన తులసమ్మ, ఎంపీటీసీలు హెచ్.కమల, వి.లావణ్యలత, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మాదలంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ శనపతి పావని జెండాను ఎగుర వేశారు. పాఠశాలల్లో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు మువ్వన్నెల జెండాలను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.

జియ్యమ్మవలస: తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎంపీపీ కామేశ్వరి జెండా ఎగురవేశారు. బీజే పురం, జియ్యమ్మవలస, కుదమ ఉన్నత పాఠశాలల్లో జడ్పీటీసీ మంగమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. చినమేరంగి జూనియర్ కళాశాలలో ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు జెండా ఎగురవేశారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఏవీ విజయసింహ జెండా ఎగురవేశారు. చినమేరంగి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వి.పాపారావు జెండా ఎగురవేయగా, పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయా పాఠశాలల్లో జెండా ఎగురవేశారు. తిరుమలసాయి విద్యానికేతన్‌లో బీజేపీ జాతీయ ఎస్టీ మోర్చా కార్యదర్శి నిమ్మక జయరాజు జెండా ఎగురవేశారు. జియ్యమ్మవలస తహసీల్దార్ కార్యాలయం వద్ద దత్తి లక్ష్మణరావు, ఆర్ఐ శివజగన్మోహనరావు, ఏపీవో సురేష్‌కుమార్, వీఆర్వో, వీఆర్ఏలు, పోలీసులు పాల్గొన్నారు. కాగా జడ్పీటీసీ మంగమ్మ వెంట కురుపాం ఏఎంసీ మాజీ చైర్మన్ డొంకాడ రామకృష్ణ ఉన్నారు. పెదబుడ్డిడి పాఠశాలలో ఎంపీటీసీ సభ్యులు ఎస్.బాబూభువన మోహనరావు జెండా ఎగురవేశారు.


జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి


కురుపాం కోర్టులో జెండా ఎగురవేస్తు న్యాయమూర్తి గంగరాజు


ఉద్యానవన కళాశాలలో జెండాను ఎగురవేస్తున్న డీన్


ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం


కొమరాడలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ ప్రియాంక


జియ్యమ్మవలసలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ


బీజే పురంలో జెండా ఎగురవేసుతున్న జడ్పీటీసీ మంగమ్మ

చింతలబెలగాం వీఆర్వో ఎక్కడ..?

● 7వ తేదీ నుంచి విధులకు గైర్హాజరు

చింతలబెలగాం (జియ్యమ్మవలస): రైతు సేవలో నిత్యం ఉండాల్సిన గ్రామ రెవెన్యూ అధికారి పది రోజులగా విధులకు గైర్హాజరై ఉన్నతాధికారులకు సమాచారం లేని సంఘటన చోటు చేసుకుంది. చింతలబెలగాం రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న మండంగి తిరుపతిరావు ఈ నెల 2వ తేదీ నుంచి రావడం లేదని ఆ రెవెన్యూ పరిధి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతుల సమస్యలు పరిష్కారానికి వీఆర్‌వోలదే కీలక పాత్ర. ఇటువంటి సమయంలో విధులకు హాజరుకాకపోవడం, ఉన్నతాధికారులు వాకబు చేసినా సమాచారం లేకపోవడంతో వీఆర్‌వోపై రైతులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ కేవీఎస్ భాస్కరరావు చింతలబెలగాం రెవెన్యూ గ్రామానికి ఇన్‌చార్జి వీఆర్‌వోగా ఎస్కే తిరుపతిరావును నియమించినట్టు చెబుతున్నారు. గైర్హాజరైన వీఆర్‌వో మండంగి తిరుపతిరావుపై చర్యలు తీసుకోవాలని ఆ రెవెన్యూ గ్రామ రైతులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

కనిపించకపోవడం వాస్తవమే

వీఆర్‌వో తిరుపతిరావు ఈ నెల 2వ తేదీ నుంచి 6వ తేదీ వరకు సెలవుపై వెళ్లారు. తరువాత 7వ తేదీ నుంచి నేటివరకు విధులకు హాజరుకాలేదు. రైతుల శ్రేయస్సు దృష్ట్యా ఇన్‌చార్జి వీఆర్‌వోగా మరొకరిని నియమించాం. విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియపరిచి వారి ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకుంటాం.

కేవీఎస్ భాస్కరరావు, ఇన్‌చార్జి తహసీల్దార్

చైనా వస్తువులకు వ్యతిరేకంగా ర్యాలీ

పెదమేరంగి (జియ్యమ్మవలస): చైనా దేశపు వస్తువులను ప్రతీ భారతీయుడు బహిష్కరించాలని పెదమేరంగి కూడలి వద్ద తిరుమలసాయి విద్యా నికేతన్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన గిరిజనాభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆరిక సింహాచలం మాట్లాడుతూ మన దేశంలో వ్యాపార కార్యకలాపాలు స్వేచ్ఛగా నిర్వహించుకుంటూ వేల కోట్ల రూపాయలు లాభాలు పొంది మనపైనే తిరగబడే దుష్ట చైనా వస్తువులను ఇక నుంచి ప్రతీ భారతీయుడు బహిష్కరించాలని కోరారు. పెదమేరంగి కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి విద్యార్థులు, ఉపాధ్యాయులు నిరసనలు తెలియజేశారు. దీనికి ప్రజలు భారీ సంఖ్యలో సంఘీభావం తెలియజేశారు.


పెదమేరంగి కూడలి వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థులు

ఉత్తమ విద్యార్థులకు బంగారు పతకాలు

బీజే పురం (జియ్యమ్మవలస): బీజే పురం పాఠశాలలో 2016-17 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉతమతమ ప్రతిభను కనపర్చిన నలుగురు విద్యార్థులకు ఎంపీపీ దత్తి కామేశ్వరి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దత్తి లక్ష్మణరావు చేతులమీదుగా బంగారు, వెండి పతకాలను అందజేశారు. వంగల భాగ్యలక్ష్మి, అలజంగి రాకేష్‌కు ప్రోత్సాహకాలు అందజేశారు. పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం చదివి 9.8 పాయింట్లు సాధించిన జామి కీర్తన, లచ్చిరెడ్డి ఏకలవ్య వెండి పతకాలను అంజేశారు. వంగల భాగ్యలక్ష్మి, జాతీయ ఇన్‌స్పైర్ అవార్డు సాధించినందుకు హెచ్ఎం జగన్నాధరథో, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.


బంగారు పతకాలను అందజేస్తున్న దృశ్యం

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5,7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యా సంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మొదటి పేజీ తరువాయి

అభివృద్ధికి సంకల్పం

బడ్జెట్‌లో కూడా ఒక వైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలకు ఎటువంటి విఘాతం కలుగకుండా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని చెప్పారు. ఎన్నికల వాగ్దానాలను అమలు చేస్తూనే రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న విషయాన్ని ప్రస్తావించారు. వెనుకబడిన జిల్లాగా గుర్తించిన కారణంగా జిల్లాను ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తున్నామని గుర్తుచేశారు. అసంపూర్తిగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. తోటపల్లి సాగునీటి ప్రాజెక్టు ద్వారా ఇప్పటికే 50వేల ఎకరాలకు నీరు అందిస్తున్నామని, వచ్చేఏడాది 70వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామన్నారు. బొబ్బిలి, గజపతినగరం బ్రాంచ్ కాల్వల పనులు పూర్తి చేసి అదనంగా ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని చెప్పారు. 2018 నాటికి తారకరామ తీర్థ సాగర్ ప్రాజెక్టును పూర్తిచేసి నెల్లిమర్ల నియోజకవర్గ రైతులకు సాగునీరు, విజయనగరం పట్టణ ప్రజలకు తాగునీరు అందిస్తామన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి కోసం నాబార్డు రూ.250 కోట్లు రుణంగా మంజూరు చేసిందన్నారు. సాగునీటి వనరులు లేని ప్రాంతాల్లో భూగర్భ జలాలను వినియోగించే విధంగా ఎన్‌టీఆర్ జలసిరితో 3360 బోకుబావులను తవ్వించామన్నారు. వీటిలో 546 బోరు బావుల వద్ద సౌర విద్యుత్ పంపుసెట్లు ఏర్పాటు చేశామన్నారు. అలాగే రైతులకు కూలీల సమస్యలు లేకుండా ఉండేందుకు వ్యవసాయ యాంత్రీకరణను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. రైతు రథం పథకంలో భాగంగా జిల్లాకు 320 ట్రాక్టర్లను రైతులకు అందిస్తున్నామన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని, ఇందులో భాగంగా డైరీలు, గొర్రెల పెంపకం, కోళ్ల పెంపకం, చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. గరుగుబిల్లి మండలంలో ఉద్యాన వన కళాశాలను ప్రారంభించామన్నారు. గరివిడి మండలానికి పశు వైద్య కళాశాలను మంజూరు చేశామని చెప్పారు. త్వరలో ఇందుకు సంబంధించిన భవనాల నిర్మాణం చేపట్టనున్నామన్నారు. ఇందుకోసం రూ.81.72 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామని, 138 పంచాయతీల్లో ఘన వ్యర్థాల నుంచి సంపదను తెచ్చిపెట్టే కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. 524 గ్రామాల్లో కేంద్ర మంత్రి అశోక్ గజపతి ఎంపీ నిధులతో ఎల్‌ఈడీ దీపాలు ఏర్పాటు చేశామన్నారు. 100 గంటల్లో 10వేల మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టి మన్‌కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోదీ కలెక్టర్‌ను అభినందించిన విషయాన్ని గుర్తుచేశారు.

● జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో 14వ ఆర్థిక సంఘ నిధులు రూ.18.43 కోట్లతో సమగ్ర రక్షిత మంచినీటి పథకాల నిర్వాహణ చేపట్టామన్నారు. రూ.20లక్షలతో బయోగ్యాస్ యూనిట్లు మంజూరు చేశామన్నారు. రూ.21.50 లక్షల వ్యయంతో జడ్పీలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేశామని చెప్పారు.

● జిల్లాలో మూడు భారీ తాగునీటిప్రాజెక్టులను రూ.78 కోట్లతో చేపట్టామన్నారు. వీటి ద్వారా 175 గ్రామాల్లోని ప్రజలకు తాగునీటిని అందిస్తామన్నారు.

● ఎన్‌టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా జిల్లాలో ఇంతవరకు 20450 ఇళ్లను మంజూరు చేశామని, ఇందులో 4685 పూర్తయ్యాయని చెప్పారు. ఈ ఏడాది మరో 16183 ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు.

● రూ.3 కోట్లతో తాటిపూడిలో క్రీడా అకాడమీని, రూ.20 కోట్ల వ్యయంతో 360 మంది క్రీడాకారులకు శిక్షణ అందించే పీవీ స్పోర్ట్స్ మోడల్ స్కూల్‌ను విజ్జీ స్టేడియంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో ఏడు చోట్ల క్రీడా వికాస కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు.



సాంస్కృతిక ప్రదర్శనలను వీక్షిస్తున్న ప్రేక్షకులు

● రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ సహకారంతో రూ.కోటి వ్యయంతో కొనుగోలు చేసిన సంచార వైద్యశాల అందుబాటులోకి వచ్చిందని చెప్పారు.

● జిల్లాకేంద్ర ఆసుపత్రిలో అధునిక మార్చురీ అందుబాటులోకి రానుందని, మోడరన్ కిచెన్, 20పడకల ఐసిలేషన్ వార్డు, 50 పడకల పిల్లల వార్డు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.

● మహిళా సంఘాలతో 17 జనరిక్ మందుల షాపులు ఏర్పాటు చేశామన్నారు.

● ప్రతి నియోజకవర్గంలో పారిశ్రామిక పార్క్‌ను ఏర్పాటు చేసేందుకు వీలుగా 1315 ఎకరాల ల్యాండ్ బ్యాంక్‌ను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. రూ.22 కోట్ల పెట్టుబడితో పరిశ్రమలు స్థాపించేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. కొత్తవలస మండలం చినరావుపల్లి వద్ద ఔషధ తయారీ పరిశ్రమ వస్తున్నదని, పరిశ్రమల స్థాపన ద్వారా ఈ ప్రాంత యువత ఇక్కడే ఉపాధి పొందే వీలుంటుందని చెప్పారు.

● భోగాపురంలో ఏర్పాటు కానున్న గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ద్వారా జిల్లా త్వరగా అభివృద్ధి చెందేందుకు వీలుంటుందన్నారు.

● గిరిజన గ్రామాల రోడ్ల కోసం ఉపాధి హామీ నిధులతో రూ.219 కోట్ల వ్యయంతో నిర్మాణాలు చపట్టనున్నామని తెలిపారు. 450 గ్రామాలకు వీటి ద్వారా రోడ్డు సౌకర్యాలు మెరుగుపడున్నాయన్నారు. అలాగే పింఛన్లు ప్రతి నెల 5వ తేదీలోగా అందించే ఏర్పాట్లు చేశామన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ స్వాతీరాణి, ఎమ్మెల్యే కేఏ నాయుడు, ఎమ్మెల్సీ సంధ్యారాణి, మహిళా కమిషన్ సభ్యురాలు కొయ్యాన శ్రీవాణి, కలెక్టర్ వివేక్ యాదవ్, జెసీ లక్కర్, ఎస్పీ పాలరాజు, ఎఎస్పీ రమణ, న్యాయమూర్తులు హాజరయ్యారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్టాళ్లు కూడా ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయి.

పిడుగుపడి భర్త మృతి

గాయపడింది. ఎస్ఐ తెలిపిన వివరాలమేరకు... కళ్లేపల్లి గ్రామం శివారు పూడివానిపాలేనికి చెందిన దంపతులు అప్పల్ల, అమ్మాయిలు రెండురోజులుగా పొలం పనులు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో మంగళవారం నారుతీతలో నిమగ్నమయ్యారు. మధ్యాహ్న సమయంలో వీరికి దగ్గరలోనే పిడుగుపడింది. ఆ దాటికి అప్పల్ల అక్కడికక్కడే మరణించాడు. తీవ్రంగా గాయాలపాలైన అమ్మాయిలను చుట్టుపక్కల వారు ఎస్.కోట సీహెచ్‌సీకి తరలించారు. పిడుగు వార్త తెలుసుకున్న వెంటనే శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి ఆసుపత్రికి వెళ్లారు. చికిత్స పొందుతున్న అమ్మాయిలను పరామర్శించారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

అనాథలైన పిల్లలు

పిడుగుపడి చనిపోయిన అప్పల్ల, గాయపడిన అమ్మయిలకు కూతురు, కొడుకు వున్నారు. కుమార్తె సుబ్బలక్ష్మి డిగ్రీ పూర్తిచేసింది. కుమారుడు రామకృష్ణ డిప్లొమా చదువుతున్నాడు. వీరిద్దరు తల్లిదండ్రుల సంపాదనతోనే చదువుకుంటున్నారు. తండ్రిని కోల్పోవడం.. తల్లి ఆస్పత్రి పాలు కావడంతో తీవ్ర రోదిస్తున్నారు.



చికిత్స పొందుతున్న అమ్మాయిలు

తప్పిన ముప్పు

చెందిన విద్యార్థులు స్కూల్ బస్సులో చంద్రావిద్యానికేతన్ పాఠశాలకు ఉదయానే వెళ్లారు. జెండా వందనం అనంతరం తిరిగి 20 మందితో ముంజేరు వైపు నుంచి వస్తుండగా భోగాపురం సమీపంలో ద్విచక్రవాహనాన్ని బస్సు డ్రైవర్ తప్పించబోతుండగా బస్సు అదుపుతప్పింది. పక్కనే ఉన్న తాటి చెట్లను ఢీకొని వాటిపైనే వాలింది. దీంతో ఒక్కసారిగా పిల్లలంతా కుదుపునకు గురయ్యారు. అక్కడ చెట్లే లేకుంటే 10మీటర్ల లోతుకు బోల్తా పడుండేది. దీంతో ఘోర ప్రమాదం తప్పినట్లయింది. ఘటనలో 13 మంది విద్యార్థులు గాయపడగా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. బైరెడ్డిరాంబాబు, దుర్గాప్రసాదు, బమ్మిడిరేణుక, డి.వాసు, కొయ్యపార్వతి, రాజశేఖర్, ఎం.శరణ్య, సాగర్, మరో ఎడుగురికి గాయాలయ్యాయి. వారిని చికిత్స కోసం ఆటోల్లో ఆసుపత్రులకు తరలించారు. స్థానిక సుందరపేట సీహెచ్‌సీలో ముగ్గురు, భోగాపురం ప్రైవేటు ఆసుపత్రిలో 10 మంది చికిత్సపొందారు. విద్యార్థులకు చంద్రావిద్యానికేతన్ యాజమాన్యం దగ్గరుండి చికిత్స అందించేలా చూశారు. విషయం తెలుసుకొన్న ఎస్ఐలు తారకేశ్వరరావు, మహేష్‌లు సిబ్బందితో కలసి సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించి కేసు నమోదు చేశారు.









చికిత్సపొందుతున్న విద్యార్థులు

చికెన్ ధరలు

	బాయిలర్	వెన్‌కాబ్
రిటైల్‌ధర	70	73
విత్‌స్కిన్	150	122
స్కిన్‌లెస్	160	144

కోడి గుడ్లు (నెక్)

విశాఖపట్నం	రూ.360
విజయనగరం	రూ.364
శ్రీకాకుళం	రూ.364





భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంతమంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహామాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..



'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిటలాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్లు సురసుర కాగే నూనెలో కరకరలాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND FOR FUN CAME CAN CAR AND ARE TOO WHAT

జతపరచండి



చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan

చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గురుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

రాము : నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!


రాంబాబు : !!!!!!!!

దారి కనుక్కోండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
చెప్పగలరా? : వధువు



తిరుపతిలో త్రివర్ణ శోభ







స్వతంత్ర స్ఫూర్తితో మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. తిరుపతి వేదికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు అంబరాన్నంటాయి. పోలీసు, ఎక్సైజ్, సైనిక్ స్కూలు, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్, సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు, రెడ్‌క్రాస్, మాజీ సైనిక బృందాల కవాతుతో ఎస్వీయూనివర్సిటీ స్టేడియం కొత్త శోభను సంతరించుకుంది. సంప్రదాయ నృత్యాలు, వాహన విన్యాసాలు ప్రేక్షకులను అలరించాయి.



విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

విజయనగరం టౌన్: పట్టణంలోని ఆరోవార్డులోని పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రాజేష్, టీడీపీ నాయకుడు ఎం.ముత్యాలరావులతో కలిసి విద్యార్థులకు బ్యాగులు, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం వార్డులో ఏర్పాటు చేసిన మంచినీటి బోరింగును ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ త్యాగధనుల పోరాటమే స్వాతంత్ర్య ఫలాలని చెప్పారు. కార్యక్రమంలో ఆరో వార్డు టీడీపీ నాయకులు సుధా శ్రీనివాస్, వడ్డి రవికుమార్ పాల్గొన్నారు.


మున్సిపల్ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న చైర్మన్ రామకృష్ణ, జెండా ఎగురవేస్తున్న ఐవీపీ రాజు, విద్యార్థుల వేషధారణలు, బ్యాగులు ఇస్తున్న దృశ్యం

మువ్వన్నెల రెపరెపలు

● ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాలు, కార్యాలయాల్లో పంద్రాగస్టు వేడుకలు ● ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జెండా పండుగ అంబరాన్ని తాకింది. విజయనగరం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ ఆవిష్కరించారు. కమిషనర్ కనకమహాలక్ష్మీతో పాటు, మున్సిపల్ కౌన్సిలర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎంతోమంది త్యాగవీరుల ఫలితమే స్వాతంత్ర్యమన్నారు. ప్రగతి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. టీడీపీ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు పెద్దింటి అప్పారావు, అప్పలరాజు, రెడ్డి, ప్రకాష్, నారాయణ, రాజినాయుడు, తిరుపతిరావు, ప్రసాద్‌రావు, దుర్గాప్రసాద్, సూరిబాబు, పైడిరాజు, సీతామహాలక్ష్మీ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే లంకవీధిలోని రక్షణ సెక్యూరిటీ సంస్థ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో రక్షణ సెక్యూరిటీ అధినేత గార శ్రీనివాసరావు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో..

విజయనగరం రూరల్: పట్టణ శివారులోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధనకు ఎంతోమంది ప్రాణాలర్పించారన్నారు. వారి కృషి ఫలితంగా వచ్చిన స్వాతంత్ర్యాన్ని మనం అనుభవిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రిటైర్డు ఉద్యోగికి సన్మానం

దాసన్నపేట: పట్టణంలోని కేఎల్‌పురం రాధాకృష్ణ ఆలయ సమీపంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు జి.పార్థసారధి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు లచ్చినాయుడు, కన్నంనాయుడు, భాస్కరరావు, కేవీ రమణమూర్తి, దాలిబాబు, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విశ్రాంత సైనిక ఉద్యోగి కృష్ణారావును సన్మానించారు.

రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ ఆధ్వర్యంలో..

పూల్‌బాగ్‌లోని అంధుల పాఠశాలలో పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు రంజిత్ ఓఫీర్ పిలుపుమేరకు జిల్లా క్రైస్తవ పరిషత్ అధ్యక్షురాలు రేగేటి స్వర్ణలత, ఒపేర్ మినిస్ట్రీస్ జిల్లా అధికార ప్రతినిధి గంటిబోయిన జాషువా ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. కార్యక్రమలో పరిషత్ ప్రతినిధులు ఎ.బాలశివాజీ, సంధ్యా, మామిడి వెంకటరమణ, బి.జ్ఞానానందం, అర్జున్, ఆంద్రేయ, నాగార్జున, ఐజాక్ పాల్గొన్నారు.

పోలీసు శిక్షణా కళాశాలలో..

స్వాతంత్ర్యం సాధించడంలో సమరయోధులు చేసిన త్యాగాలను విద్యార్థులు తెలుసుకోవాలని పోలీసుశిక్షణా కళాశాల ప్రిన్సిపాల్ రాజశిఖామణి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం మంగళవారం కొత్తాగ్రహారంలోని గుంటూరు సుజాత విద్యా సంస్థలు ఆధ్వర్యంలో డైరెక్టర్ బి.ఎ.రావు అధ్యక్షతన నిర్వహించారు. ప్రిన్సిపాల్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ పైడిరాజు, వెంకటరావు, ఎం.అనిల్, ఉమామహేశ్వరరావు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో...

పట్టణంలోని నాలుగోతరగతి ఉద్యోగుల సంఘ భవనంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏపీఎన్జీవో జిల్లా శాఖ అధ్యక్షుడు బి.ఎస్.ఆర్.ప్రభూజీ ఇక్కడ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.లక్ష్మణరావు, ముువ్వల గంగాప్రసాదరావు, కె.శేషావతారం పాల్గొన్నారు. అలాగే పూల్‌భాగ్‌లోని ఎంఆర్ పీజీ కళాశాలలో సంచాలకులు ఐ.భాస్కరరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల త్యాగాలతో స్వాతంత్ర్య సిద్ధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


ఎంఆర్ పీజీ కళాశాలలో జెండా ఎగురవేస్తున్న దృశ్యం

విద్యా సంస్థల్లో జెండా పండుగ

పట్టణంలోని త్రిశూల్ రమణ పబ్లిక్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవం వైభవంగా జరిగాయి. జాతీయ జెండాను స్కూల్ కరస్పాండెంట్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం స్కూల్ విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో వారు చేసిన సేవలను వివరించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు బిస్కెట్లు, స్వీట్లను పంపిణీ చేశారు. అలాగే రెండో వార్డు మున్సిపల్ పాఠశాలలో ఘనంగా జెండా పండుగ నిర్వహించారు. జాతీయ పతాకాన్ని మున్సిపల్ కౌన్సిలరు మురగడాపు పార్వతీ ఆవిష్కరించారు. క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే 39వ వార్డులోని మున్సిపల్ పాఠశాలలో హెచ్‌ఎం అచంట మణి జెండా ఎగురవేశారు. ఫోర్చునిటీ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. జాతీయ జెండాను స్కూల్ ప్రిన్సిపాల్ రవి కె.మండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో డైరక్టరు మధు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.


పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో నివాళి అర్పిస్తున్న ప్రిన్సిపాల్, అంధ విద్యార్థులతో క్రైస్తవ పరిషత్ సభ్యులు, విజ్ఞానభారతిలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

నగరంలో భారీ వర్షం

విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలో మంగళవారం భారీ వర్షం కురిసింది. ఉదయం వేసవిని తలపించే ఎండ ఉండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో వాతావరణం ఒక్కసారిగా మారింది. రెండు గంటల పాటు భారీగా వర్షం పడింది. ఉదయం ఎండవేడిమితో ఇబ్బందులు పడిన ప్రజలు వర్షంతో ఉపశమనం పొందారు. పట్టణంలోని ప్రధాన రహదారులు బురదగా మారింది. ఉదయం జెండా పండుగ కార్యక్రమం పూర్తయితన తర్వాత వర్షం కురియడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు ఊపిరిపీల్చుకున్నారు.

యథేచ్ఛగా మాంసం విక్రయాలు

విజయనగరం టౌన్: స్వాతంత్ర్య దినోత్సవం రోజున మద్యం, మాంసం దుకాణాలు మూసివేయాలన్న ప్రభుత్వ నిబంధన విజయనగరం పట్టణంలో అమలు కాలేదు. మాంసం, మద్యం దుకాణాలు తెరిచినా సంబంధిత అధికారులు చూసీచూడనట్టు వ్యవహరించారు. సెలవుపూట తక్కువ దుకాణాలు ఉండడంతో చికెన్ ధర కొండెక్కింది. మద్యం షాపులు వెనుక నుంచి యథేచ్ఛగా విక్రయాలు చోటుచేసుకున్నాయి.

'శిశుగృహ'కు పూర్వ విద్యార్థుల వితరణ


వాటర్ ఫ్యూయర్ అందిస్తున్న పూర్వ విద్యార్థులు

విజయనగరం రూరల్: కేఎల్‌పురం రెవెన్యూకాలనీలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిశుగృహకు నారాయణ కళాశాల పూర్వ విద్యార్థులు రూ.30వేలు విలువ చేసే వాటర్ ప్యూరిఫైర్, పరుపులు, ఫ్యాన్లు, తదితర సామగ్రిని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా పీడీ ఏఈ రాబర్ట్స్ మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో శిశుగృహను నిర్వహిస్తున్నామన్నారు. పూర్వ విద్యార్థులు ఈ సామగ్రిని అందించడం అభినందనీయమన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఆరేళ్లుగా తాము శిశుగృహకు అవసరమైన వస్తువులను అందజేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు బాలు, పృథ్వీ, బాలాజీ, హేమంత్, కుసుమ, స్నేహా, యశ్వంత్, సుమ, హైమా, శరత్, శివ, గోవింద్, రవి పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాల పంపిణీ


ప్రతిభా పురస్కారం అందిస్తున్న సంఘ ప్రతినిధులు

కలెక్టరేట్: పది, ఇంటర్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన పద్మశాలి విద్యార్థులకు రిటైర్డు ఏఎస్పీ మీసాల మాధవరావు మంగళవారం ప్రతిభా పురస్కారాలు పంపిణీ చేశారు. పట్టణంలోని రోటరీ క్లబ్‌లో జిల్లా పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. 101మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ ఒక ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. సంఘం ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం జనరల్ సెక్రటరీ పెంటపల్లి తమ్మిశెట్టి, సంఘం నాయకులు కోటంశెట్టి శ్రీనివాసరావు, కొప్పల రమేష్, డాక్టరు వి.వెంకటరావు, కానూరి నారాయణరావు, ఎం.కొండలరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పది నిమిషాల్లో పట్టాదారు పాసుపుస్తకం

రామభద్రపురం: మీసేవ కేంద్రాల ద్వారా పట్టాదారు పాసు పుస్తకాలు 10 నిమిషాల్లో అందించడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రామభద్రపురం గ్రామానికి చెందిన తిరుపతిరావు పాసు పుస్తకం పోగొట్టుకున్నారు. ఈ విషయాన్ని వెంటనే తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న మీసేవ నిర్వాహకుడు అక్కేన నాగేశ్వరరావుకు తెలియజేశారు. దీంతో ఆయన ఆన్‌లైన్‌లో ఉన్న తిరుపతిరావు భూ వివరాల ప్రకారం కేవలం 10 నిమిషాల్లో పాసు పుస్తకం, టైటిల్ లీడ్‌లు అందించారు. భూ వివరాలు వెబ్ ల్యాండ్‌లో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.




బొబ్బిలి కోటలో జెండా ఎగురవేస్తున్న భాస్కరరావు, గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న అచ్యుతవల్లి




కాంగ్రెస్, తహసీల్దార్ కార్యాలయాల వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న శంబంగి, ఎంపీపీలు

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

బొబ్బిలి: స్వాతంత్ర్య దినోత్సవం మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పూలమాల వేసి, నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ఉత్తమ అధికారులకు, సిబ్బంది ప్రశంసా పత్రాలు అందజేశారు. మహాత్మా గాంధీ కన్న కళలు సాధించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చోడిగంజి రమేష్‌నాయుడు, కమిషనర్ శంకరరావు, ఏఎంసీ చైర్మన్ పువ్వల శ్రీనివాసరావు, కౌన్సిలర్ రౌతు రామ్మూర్తినాయుడు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు రాంబార్కి శరత్, నాయకులు రామవరపు కల్యాణి, వెలగాడ హైమావతి, మరిపి తిరుపతినాయుడు, బొబ్బాది తవిటినాయుడు పాల్గొన్నారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు రాంబార్కి శరత్ అధ్యక్షతన బొబ్బిలి కోటలో ఆ పార్టీ కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శి తూముల భాస్కరరావు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే వైసీపీ పట్టణ కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు సావు కృష్ణమూర్తినాయుడు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఇంటి గోపాలరావు, మాజీ కౌన్సిలర్‌లు ఇంటి గోవిందరావు, మునకాల కృష్ణారావు, పాలవలస ఉమ, తూముల రామసుధీర్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ కార్యాలయంలో జాతీయ జెండాను పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి శంబంగి వెంకట చిన్నప్పలనాయుడు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నేతలు యడ్ల రామ్మూర్తి, పాలవలస సూర్యనారాయణ, మజ్జి జగన్నాథం, బంటు కృష్ణమూర్తినాయుడు, శంబంగి వేణుగోపాలనాయుడు, ఎ.శ్రీనివాసరావు, త్రినాథనాయుడు తదితరులు పాల్గొన్నారు. పట్టణ పోలీసు స్టేషన్ ఆవరణలో బొబ్బిలి డీఎస్పీ సౌమ్యలత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐ వై.రవి, రూరల్ సీఐ ఎస్.గోవిందరావు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే పట్టణ దర్జీల సంఘం ఆధ్వర్యంలో బొబ్బిలి తాండ్ర పాపారాయ సెంటర్‌లో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా దర్జీలు సొంతంగా తయారు చేసిన 71 అడుగుల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనాథ పిల్లలకు దుస్తులు, ప్లేట్లు పంపిణీ చేశారు. పాత బస్టాండ్‌లో ఉన్న లక్ష్మి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు.

- **రామభద్రపురం:** స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ రత్నకుమార్ అధ్యక్షతన తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీపీ అప్పికొండ శ్రీరాములనాయుడు జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ డీడీ నాయుడు, ఏఎస్ఐలు మహేశ్వరరావు, వ్యవసాయ కార్యాలయంలో ఏవో అనురాధపండా, రామభద్రపురం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ చొక్కాపు సుశీల జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే బైపాస్ కూడలి వద్ద గాంధీ విగ్రహానికి మారుతీ కాలనీ యువకులు, వార్డుమెంబర్ చింతల ఉమ పూలమాలలు వేశారు.
- **బాడంగి:** మండలంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవరం ఘనంగా నిర్వహించారు. కేజీబీవీలో ఎంపీపీ లక్ష్మి, ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎంపీటీసీ అప్పలనరసమ్మ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జనార్దనరావు, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ డి.రవికుమార్‌లు జాతీయ జెండాను ఎగుర వేశారు. జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.
- **తెర్లాం:** మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల వద్ద జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు.
- **బొబ్బిలి రూరల్:** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గోర్జి వెంకటమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె.సూర్యనారాయణ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని, గ్రామాలను స్వర్గసీమగా చేయాలని ఎంపీపీ పిలుపునిచ్చారు. ముఖ్యంగా బహిరంగ మలవిసర్జన, విరివిగా మొక్కలు నాటడం, చంద్రన్న బాటలో సీసీ రోడ్లు నిర్మాణం వంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నారాయణప్పవలస ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం జేసీ రాజు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 71 ఆకారంలో విద్యార్థులను కూర్చోబెట్టి, దేశభక్తిని చాటారు. కలవరాయి స్వామివివేకానంద కాలేజీలో ప్రిన్సిపాల్ నాగమల్లేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. శాంతియుత, అహింసా మార్గాలను అనుసరించే విధానంలో మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. నాటి చరిత్రను విద్యార్థులు తెలుసుకోవల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యంలో అశ్రువులు బాసిన ప్రతి ఒక్కరికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ చింతల నీరజ, ఎంపీడీవో ఎ.త్రినాథరావు, డీటీ కె.అప్పలరాజు, ఈవోపీఆర్‌డీ రాజు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



బొబ్బిలి పట్టణంలో 71 అడుగుల జెండా ప్రదర్శన



వైసీపీ కార్యాలయం వద్ద నాయకులు..




రామభద్రపురం, బాడంగిలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, అధికారులు

వంటపాత్రల పంపిణీ

రామభద్రపురం: సమయపాలన పాటించాలని రామభద్రపురం సర్పంచ్ చొక్కాపు సుశీల అంగన్‌వాడీ సిబ్బందికి సూచించారు. మంగళవారం పంచాయతీ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలకు వంట పాత్రలు, పిల్లలకు కుర్చీలు, గ్లాసులు, కంచాలు అందజేశారు. ఈ సందర్భంగా ఈవో ప్రసాదరావు మాట్లాడుతూ, అంగన్‌వాడీలను బలోపేతం చేసి, చిన్నారులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని కోరారు. మాట్లాడుతూ, కేంద్రాల్లో మెనూ పాటించాలని సూచించారు.

ఉపాధ్యాయులకు సన్మానం

తెర్లాం: ఉద్యోగులు ఉత్తమ సేవలందిస్తే వారికి అవే పురస్కారాలు అని ఎంఈవో ఎ.త్రినాథరావు అన్నారు. మంగళవారం పణుకువలస మండల ప్రాథమిక పాఠశాల ఆవరణలో బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేశారు.

‘తెంటు’ సేవలు మరువలేనివి

బాడంగి: మాజీ ఎమ్మెల్యే, దివంగత తెంటు జయప్రకాశ్ సేవలు మరువలేనివని ఆయన తనయుడు, టీడీపీ ఇన్‌చార్జి తెంటు లక్ష్మునాయుడు అన్నారు. మంగళవారం టీడీపీ బంగ్లాలో జయప్రకాశ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. అనంతరం లక్ష్మునాయుడు మాట్లాడుతూ, తన తండ్రి నైతిక విలువలకు పెద్దపీట వేశారని, ప్రభుత్వ ఫలాలు నేరు పేదలకు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అనంతరం పిన్నవలసలో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి.లక్ష్మి, సర్పంచ్ పాపినాయుడు, మాజీ సర్పంచ్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే వసుధ ఫౌండేషన్ సమకూర్చిన పుస్తకాలు, పెన్నులను ముగడ పాఠశాల విద్యార్థులకు తెంటు లక్ష్మునాయుడు పంపిణీ చేశారు.

రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత వైద్యశిబిరం

బొబ్బిలి: రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు ఈనెల 17న ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు బొబ్బిలి ఎంప్లాయిస్ యూనియన్ శాఖ అధ్యక్షుడు కర్రి సత్యనారాయణ తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, గుంటూరుకు చెందిన ఎముకల వైద్య నిపుణుడు శివారెడ్డి హాజరై, వృద్ధులకు వైద్యసేవలు అందిస్తారని తెలిపారు.

కీళ్లనొప్పులు, ఇతర ఎముకల సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు హాజరు కావాలని ఆయన కోరారు. అవసరమైన వారికి హెల్త్‌కార్డుల ద్వారా శస్త్ర చికిత్సలు చేయనున్నట్టు ఆయన తెలిపారు.

పాసుపుస్తకాల పంపిణీ

బొబ్బిలి రూరల్: మండల తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహసీల్దార్ కె.సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఎంపీపీ గోర్జి వెంకటమ్మ రైతులకు పట్టదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి రైతు పాసు పుస్తకాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. పాసుపుస్తకాల్లో తమ భూములు నమోదు అయినవి లేనివి తహసీల్దార్‌ను అడిగి తెలుసుకోవాలన్నారు. ఒకవేళ పాసు పుస్తకాల్లో భూములు నమోదు కాకుంటే వీఆర్వో దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతుల సంక్షేమానికి ప్రభ్వుం పెద్ద పీట వేస్తుందని, పాసుపుస్తకాలతో ప్రభుత్వ రుణాలు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ కె.అప్పలరాజు, ఆయా గ్రామాలకు చెందిన వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

బొబ్బిలి పట్టణ సమీపంలో మంగళవారం సీఐ రవి వాహన తనిఖీలు చేసి, 40 మందిపై కేసులు నమోదు చేశారు.

గ్యాస్ సమాచారం

ఈనెల 13న బుక్ చేసుకున్న బొబ్బిలి శ్రీవెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బొబ్బిలి రూరల్, బాడంగి, మక్కువ, తెర్లాం, సీతానగరం, రామభద్రపురం, బలిజిపేట మండలాల వినియోగదారులకు, ఈనెల 14న బుక్ చేసిన బొబ్బిలి పట్టణ వినియోగదారులకు బుధవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

బొబ్బిలిలో సినిమాలు

సాయిగణపతి	- లై
శ్రీవాసవి	- జయ జానకి నాయక
వెంకటకృష్ణ	- ఫిదా
వెంకటేష్	- భూతాల దిబ్బ
శ్రీలక్ష్మి	- నేనే రాజు నేనే మంత్రి

ఘనంగా రామ మాస్టారు జన్మదిన వేడుకలు

డెంకాడ: రిటైర్డ్ ఉపాధ్యాయుడు, వైసీపీ మండల నాయకుడైన పూసపాటి రామభద్రరాజు (రామమాష్టారు) 64వ పుట్టినరోజు వేడుకలు పార్టీ నాయకులు అభిమానులు కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ మండలాధ్యక్షుడు వాసుదేవరావు మాట్లాడుతూ నిరాడంబరమైన జీవితం గడుపుతూ ప్రజల మనిషిగా ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే మంచి వ్యక్తిగా గుర్తింపు పొందిన రామమాష్టారు పుట్టిన రోజు వేడుకలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా నియోజకవర్గం నుంచి ఇంత పెద్ద సంఖ్యలో అభిమానులు, నాయకులు రావడం చాలా గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మువ్వన్నెల రెపరెపలు

● వాడవాడలా ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు ● ప్రతి ఒక్కరికీ ఆర్థిక స్వాతంత్ర్యం రావాలి : ఎమ్మెల్యే పతివాడ




నెల్లిమర్ల కీర్తివీధిలో, పూసపాటిరేగ జిల్లాపరిషత్ పాఠశాల వద్ద జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే పతివాడ, మహంతి

నెల్లిమర్ల : ప్రతి ఒక్కరికి ఆర్థిక స్వాతంత్ర్యం రావాలని ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు అన్నారు. నెల్లిమర్ల నగర పంచాయతీతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. నెల్లిమర్ల కీర్తివీధిలో జరిగిన వేడుకల్లో పతివాడ పాల్గొని జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఆర్థిక అభివృద్ధిని సాధించే దిశగా ప్రయత్నించాలని అన్నారు. దేశంలో పరిశ్రమలు పెరిగితే దాని ద్వారా ఉత్పత్తి పెరిగి ఆదాయం పెరుగుతుందని అన్నారు. తద్వారా లక్షలాది మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జయరామ్‌తో పాటు పార్టీ నాయకులు గేదెల రాజారావు పతివాడ తమ్మినాయుడు, అప్పలనాయుడు, లెంక అప్పలనాయుడు, బి.నాగేశ్వరరావు, చందక పెంటంనాయుడు, శంకరరావు, చందక లక్ష్మణ, బయిరెడ్డి సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కొండవెలగాడ ఉన్నత పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో జడ్పీటీసీ గదల సన్యాసినాయుడు జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విక్టోరియారాణితో పాటు మాజీ జడ్పీటీసీ డి.శంకర సీతారామరాజు, సర్పంచ్ గదల బంగారమ్మ, గ్రామపెద్దలు పాల్గొన్నారు. చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి. నెల్లిమర్ల జూట్ మిల్లులో సీఈవో ఎం.వి.రావు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మిల్లు కమర్షియల్ మేనేజర్ పంకజ్ రాఠి, మిల్లు శ్రామిక సంఘం ప్రధాన కార్యదర్శి పతివాడ అప్పారావు, ఏపీఎం నడిపేన సత్యం, పీఆర్వో టి.వి.ఎస్.ఎన్.రాజు, ఆరిపాక బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ కె.రాజ్‌కుమార్, సీహెచ్‌సీ వద్ద డాక్టర్ సుశీల, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కె.చిన్నారావు, సతివాడ ఆదర్శ పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ ఆర్.రావుకృష్ణారావు, సతివాడ ప్రాథమిక పాఠశాల వద్ద ఎస్ఎంసీ చైర్మన్ కొరాడ సీతమ్మ తదితరులు జాతీయ పతాకావిష్కరణ చేశారు. అలాగే బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కె.ఎన్.ఎం కృష్ణారావు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, యువకులు తిరంగ యాత్రపేరిట బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నెల్లిమర్ల మెయిన్ రోడ్డుతో పాటు పలు వీధుల్లో కొనసాగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకుడు పిన్నింటి వాసు తదితరులు పాల్గొన్నారు.

పూసపాటిరేగ: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలల వద్ద టీడీపీ జిల్లా అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది త్యాగధనుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందని ఆయన అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్, కేజీబీవీ పాఠశాలలోకూడా ఘనంగా వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక జడ్పీటీసీ సభ్యులు ఆకిరి ప్రసాదరావు, స్థానిక సర్పంచ్ పిన్నింటి సన్యాసినాయుడు, తహసీల్దారు ఎర్నాయుడు, ఇన్‌చార్జి ఎంపీడీవో నారాయణరావు, ఎస్.ఐ.కళాధర్, తదితరులు పాల్గొన్నారు. కాగా స్థానికంగా గల ఓక్‌లాండ్ పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో విదేశీయులు, బ్రిటన్‌లోగల ఓక్‌లాండ్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్లు పాల్గొన్నారు. దేశభక్తిని పెంపొందించే విధంగా విద్యార్థులు పలు ప్రదర్శనలు చేపట్టారు. ఈ సందర్భంగా విదేశీయులు మాట్లాడుతూ స్వాతంత్ర్య వేడుకలలో తాము పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డెంకాడ: మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా స్థానిక మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే పతివాడ పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కంది చంద్రశేఖర్, జడ్పీటీసీ పతివాడ అప్పలనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భోగాపురం: మండలంలో స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో, ఆదర్శ పాఠశాలలో ఎంపీపీ కర్రోతు బంగార్రాజు పతాకావిష్కరణ చేశారు. అలాగే లింగాలవలసలో నూతనంగా నిర్మించిన గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన జాతీయ నాయకులను నిరంతరం స్మరించుకోవాలన్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మారెడ్డి, పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ ఇ.నరసింహారావు, సీహెచ్‌సీలో వైద్యాధికారి హైమావతి జెండా ఆవిష్కరణ చేశారు. అమటాంరాయవలసలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు పడాల రాజేశ్వరి, ఎంపీడీవో ఎర్రాల పద్మజ, తదితరులు పాల్గొన్నారు. కాగా మండలం పోలిపల్లి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎంపీపీ కర్రోతు బంగార్రాజు, సర్పంచ్ కర్రోతు సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రక్తదానంతో ప్రాణదానం చేయవచ్చునన్నారు. స్వచ్చందంగా రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ప్రభుత్వాసుపత్రి సిబ్బంది, చింతపల్లి శంకరరావు, స్థానికులు పాల్గొన్నారు.



దేశభక్తి గీతాలకు విద్యార్థుల ప్రదర్శన



గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కర్రోతు బంగార్రాజు

స్వయం ఉపాధితో మహిళల ఆర్థిక పరిపుష్టి



చెక్కులు ఎంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పతివాడ

నెల్లిమర్ల: స్వయం ఉపాధితోనే మహిళల ఆర్థిక పరిపుష్టి సాధ్యమని ఎమ్మెల్యే పతివాడ నారాయణ స్వామినాయుడు అన్నారు. నగర పంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెప్మా ఆధ్వర్యంలో పలు గ్రూపులకు మంజూరైన బ్యాంకు లింకేజీ చెక్కులను ఎమ్మెల్యే పతివాడ అందజేశారు. కమిషనర్ జయరామ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకున్ననాడే కుటుంబ సామాజిక అభివృద్ధి సాధించినట్లవుతుందని పేర్కొన్నారు. మహిళా పొదుపు సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు వరం వంటివని అన్నారు. ఈ రుణాలను మహిళలు సద్వినియోగంచేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమ ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని గుర్తుచేశారు. మహిళలు, కుట్లు, అల్లికలు నేర్చుకోవాలని సూచించారు. మహిళ సంక్షేమంలో భాగంగా రుణ మాఫీకి ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు రెండు విడతల సొమ్ము విడుదల చేసిందని.. మూడో విడత నిధులు మంజూరుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందన్నారు. సమావేశంలో సీవో గేదెల రాము, టీడీపీ మండల కమిటీ అధ్యక్షుడు గేదెల రాజారావు, భోగాపురం సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ తమ్మినాయుడు, పార్టీ నాయకులు పతివాడ అప్పలనాయుడు, లెంక అప్పలనాయుడు, బయిరెడ్డి నాగేశ్వరరావు, సత్యనారాయణ, రెడ్డి వేణు, నల్లి బంగారు చంద్రశేఖర్, కింతాడ కళావతి, రమణ, సన్యాసినాయుడు, పెంటంనాయుడు, శంకరరావు, వీరభద్రరావు పాల్గొన్నారు.

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్



విద్యార్థులకు బహుమతి ప్రదానం చేస్తున్న దృశ్యం

డెంకాడ: యువత చేతుల్లోనే దేశం భవిష్యత్ ఆధారపడి ఉందని రిటైర్డు సంక్షేమాధికారి, వైసీపీ నాయకుడు ఆర్.కనకసింహాచలం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీసీ కాలనీలో నిర్మించిన రచ్చబండను ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత తలచుకుంటే సాధించలేనిదంటూ లేదన్నారు. అందరికీ ఉపయోగ పడుతున్న ఉద్దేశంతో రూ.1.50లక్షలతో ఈ రచ్చబండను నిర్మించామన్నారు. యువకులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కోరారు. కార్యక్రమంలో కర్రి కృష్ణ, శివకృష్ణ విద్యానికేతన్ ప్రిన్స్‌పాల్ సీహెచ్ రమేష్ బాబు, సిరికి అప్పారావు, యువకులు పాల్గొన్నారు.

నిమ్మలపాలెంలో దోమలపై దండయాత్ర

కొత్తవలస రూరల్: నిమ్మలపాలెంలో సర్పంచ్ గొంప సత్యవతమ్మ ఆధ్వర్యంలో మంగళవారం దోమలపై దండయాత్ర నిర్వహించారు. గ్రామంలోని వీధులు, కాలువలు శుభ్రం చేశారు. దోమల మందును కాలువల్లో పిచికారీ చేయించారు. కాలువల్లో చెత్త వేయవద్దన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి సత్యమూర్తి, టీడీపీ నేత గొంప దుర్గామహేష్, వియ్యంపేట పీహెచ్‌సీ సిబ్బంది ప్రసాద్, సత్యారావు, జ్యోతి పుష్ప తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అష్టలక్ష్మీ పూజ

విజయనగరం టౌన్: పట్టణంలోని కల్కీ భగవాన్ ఆలయ సమీపంలో మంగళవారం రాత్రి అష్టలక్ష్మీ పూజలు వైభవంగా నిర్వహించారు. భక్తులు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం 6 గంటలకు నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగాయి.

సినిమాలు

నెల్లిమర్ల	
సాయిసుభద్ర :	లై
శ్రీనివాస :	జయ జానకి నాయక
పూసపాటిరేగ	
శ్రీసాయికృష్ణ :	నక్షత్రం
భోగాపురం	
శ్రీగోపాలకృష్ణ :	లై

ఉత్తమ అధికారుల ఎంపికపై హర్షం

మెంటాడ: స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మంగళవారం మండలంలోని ముగ్గురు అధికారులు ఉత్తమ అధికారులుగా అవార్డులు అందుకోవడంపై పలువురు హర్షం ప్రకటించారు. వైద్య రంగానికి సంబంధించి చల్లపేట వైద్యాధికారి షేక్ నసీరుద్దీన్, వ్యవసాయ రంగానికి చెందిన ఏవో ఎల్.రాజశేఖర్ మండల పరిషత్ అభివృద్ధికి కృషి చేసిన ఎంపీడీవో గంటా వెంకటరావుల ఎంపికపై ఆయా శాఖల ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. అవార్డు మరింత బాధ్యతను పెంచిందన్నారు.

మురిసిన మువ్వన్నెల పతాకం

వాడవాడలా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవాలు


సాలూరు రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మెల్సీ సంధ్యారాణి..


మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్, కమిషనర్, భంజ్‌దేవ్


మక్కువ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఉమ

సాలూరు: సాలూరు పట్టణంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మెల్సీ గుమ్మిడి సంధ్యారాణి జాతీయ జెండా ఆవిష్కరించారు. ● అర్బన్ బ్యాంకు ఎదుట అధ్యక్షుడు కె. భీమారావు, మున్సిపల్ కార్యాలయం, గాడివీధి మున్సిపల్ హైస్కూల్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ గొర్లె విజయకుమారి పతాకాన్ని ఎగురవేశారు. ● కోటవీధిలో టీడీపీ ఇన్‌చార్జి ఆర్‌పీ భంజ్‌దేవ్... లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో సంఘ అధ్యక్షుడు గొర్లె మాధవరావు... రోటరీ క్లబ్ వద్ద అధ్యక్షుడు జె. కళ్యాణ చక్రవర్తి... లయన్స్ క్లబ్‌లో అధ్యక్షుడు సీబీ శేఖర్... సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సందీప్... ఆర్య వైశ్య ధర్మశాలలో గంటా వెంకటరాజు.. టౌన్, రూరల్ పోలీస్‌స్టేషన్లలో సీఐ, ఆయా స్టేషన్ల అధికారులు... జీసీసీ ఆఫీసులో మేనేజరు రమణ... ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ బి.సహదేవుడు.. శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీలో ఎస్.కన్నారావు... రాజీవ్ జంక్షన్‌లో బీజేపీ నాయకులు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ జనార్దనరావు, కమిషనర్ ఎంఎం నాయుడు, వైస్ చైర్మన్ కాకి రంగ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి దిశగా ప్రభుత్వం..

స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ సంధ్యారాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించడమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఆయన కృషికి ప్రజల సహకారం తోడైతే దేశంలోనే రాష్ట్రం అగ్రస్థానంలో నిలవటం ఖాయమన్నారు. చైర్‌పర్సన్ విజయకుమారి మాట్లాడుతూ.. టీడీపీ హయాంలో పట్టణం ఎంతో అభివృద్ధి చెందుతోందన్నారు. భంజ్‌దేవ్ మాట్లాడుతూ.. చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధికి కేరాఫ్‌గా మారిందన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అర్బన్ బ్యాంకులో పేద విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు చైర్‌పర్సన్ విజయకుమారి, భంజ్‌దేవ్, కె.భీమారావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. చైర్‌పర్సన్ దంపతులు పేదలకు గొడుగులు అందించారు. గజలక్ష్మీ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఒకటో వార్డులో డాక్టర్ గణేశ్వరరావు బహుమతులు అందించారు. పలు రంగాల్లో ఉత్తమ సేవలందించిన వారికి జె.సీతారాం ప్రశంశా పత్రాలను అందజేశారు.

సాలూరు రూరల్‌లో..

మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మామిడిపల్లి సరస్వతి శిశుమందిర్‌లో ప్రబంధకారిణి కార్యదర్శి సువ్వాడ రమణ జాతీయపతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు సువ్వాడ తవుడు, పెద్దింటి మాధవరావు, పొట్నూరి రమణ, గంగారాం, తాడూరి తిరుపతిరావు, కరణం సన్యాసిరావు, సువ్వాడ రామకృష్ణ, ప్రధాన ఆచార్యులు గౌరీనాయుడు తదితరులు పాల్గొన్నారు. సాలూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్.ఐ బి.గణేష్ జెండా ఎగురవేశారు. బాగువలస, శివరాంపురం ఉన్నత పాఠశాలల్లో జడ్పీటీసీ సభ్యురాలు రెడ్డి పద్మావతి జాతీయజెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈదిబిల్లి వెంకటనాయుడు, కర్రి ప్రసాద్ ఉపాధ్యాయ సిబ్బంది జాగాన రామునాయుడు, శివరాంపురం సర్పంచ్ మరియదాస్, ఉపసర్పంచ్ కరిబుగత భాస్కరరావు పాల్గొన్నారు. తోణాం గిరిజన సంక్షేమ పాఠశాలలో సర్పంచ్ మువ్వల ఆదయ్య జాతీయజెండా ఎగురవేశారు. ఎంపీటీసీ ప్రతినిధి దండి శ్రీనివాసరావు, హెచ్‌ఎం ఇన్‌చార్జి బెల్లాన శ్రీరామమూర్తి, బలివాడ తిరుపతిరావు, సాంబశివరావు, రాఘవులు, పప్పల మోహనరావు, బలివాడ కనకలింగేశ్వరరావు పాల్గొన్నారు. కూర్మరాజుపేటలో సర్పంచ్ బడ్నాన పారమ్మ.. కొత్తవలస ఆశ్రమ పాఠశాలలో సర్పంచ్ ఆముజూరు రూపవతి జెండా ఎగురవేశారు. పనసలపాడు ప్రాథమిక పాఠశాలలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి గుణాపు కృష్ణ, ప్రధానోపాధ్యాయుడు జీజే రత్నాకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు. శివరాంపురం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల కోలాహలం మధ్య స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. ● స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మంగళవారం గిరిసీమల్లో ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలతో పాటు వివిధ చోట్ల జాతీయ జెండాలు ఎగురవేసి స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటారు.● బాగువలస జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది పదోతరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులను పలువురు అందజేశారు. స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మంగళవారం పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు రెడ్డి పద్మావతి, మాజీ జడ్పీటీసీ రెడ్డి తిరుపతి నాయుడు చేతుల మీదుగా నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. విద్యార్థి మణికంఠకు పెదపథం ఉపసర్పంచ్ మత్స విజయ భాస్కరరావు రూ.వెయ్యి నగదు బహుమతిని అందజేశారు. తన తండ్రి మత్స వెంకటనాయుడు జ్ఞాపకార్థం మత్స భాస్కరరావు విద్యార్థులకు దుస్తులను బొత్స వల్లంనాయుడుచే పంపిణీ చేయించారు.

విద్యపై శ్రద్ధ చూపితే బంగారు భవిత

గిరిజన విద్యార్థులు విద్యపై శ్రద్ధ చూపితే బంగారు భవిత సొంతమవుతుందని టీడీపీ సాలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆర్పీభంజ్‌దేవ్ పిలుపునిచ్చారు. తోణాం గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో మంగళవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపిన గిరిజన విద్యార్థులకు తన తండ్రి అలేఖనారాయణ్ భంజ్‌దేవ్ జ్ఞాపకార్థం నగదు పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆదయ్య, దండి శ్రీనివాసరావు, రాఘవులు, సాంబశివరావు, తిరుపతిరావు, పప్పల మోహనరావు, బలివాడ కనకలింగేశ్వరరావు, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు బెల్లాన శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

పాచిపెంటలో..

పాచిపెంటలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం రెవెన్యూ కార్యాలయం ఎదుట తహసీల్దార్ ఎంవీకెఎస్ రవి, మండల పరిషత్ కార్యాలయం, వ్యవసాయ కార్యాలయం ఎదుట ఎంపీపీ ఇజ్జాడ సింహాచలమ్మ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఎ.సన్యాసినాయుడు జాతీయ పతాకావిష్కరణ చేశారు. పాచిపెంట పీహెచ్‌సీలో వైద్యాధికారి పీవీ లక్ష్మి, గురువునాయుడుపేట పీహెచ్‌సీలో వైద్యాధికారి బి.హేమలత, కొత్తవలస పాఠశాలలో హెచ్‌ఎం గంగరాజు పతాకావిష్కరణ చేశారు. స్థానిక హైస్కూల్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జడ్పీటీసీ సభ్యురాలు సలాది అనురాధ నగదు బహుమతులు అందజేశారు.

మెంటాడలో..

మెంటాడ మండలంలో స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. రెవెన్యూ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శొంఠ్యాన సింహాచలం మువ్వన్నెల జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆండ్ర పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ భాస్కరరావు, గాయత్రి విద్యానికేతన్‌తో పాటు పంచాయతీ కార్యాలమంలో సర్పంచ్ పాండ్రంకి కొండమ్మ, మెంటాడ పీఏసీఎస్ ఆవరణలో డైరక్టర్ కొల్లా రామలింగేశ్వరరావు, పీహెచ్‌సీలో వైస్ ఎంపీపీ చలుమూరి వెంకటరావు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయదేవి, డీటీ అప్పారావు, జడ్పీటీసీ సభ్యురాలు మాధవి, ఎంపీటీసీ సభ్యురాలు మండల సన్యాసమ్మ పాల్గొన్నారు.


సాలూరు రూరల్: పనసలపాడులో జెండాకు వందనం చేస్తున్న హెచ్‌ఎం

మక్కువలో..

మక్కువ మండలంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయం, ఆదర్శ పాఠశాల తదితర చోట్ల ఎంపీపీ పెంట ఉమ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యుడు పెంట తిరుపతిరావు, ఎంపీడీవో ఎన్. రామారావు, తహసీల్దార్ కేవీ రామారావు పాల్గొన్నారు. పెట్రోల్ బంకు ఎదుట తహసీల్దార్ కేవీ రామారావు జాతీయజెండా ఎగురవేశారు. కార్యక్రమంలో పెట్రోల్ బంక్ యాజమాని విజయకుమార్ ఉన్నారు.

ఇష్టపడి చదవండి.. లక్ష్యాన్ని చేరుకోండి..

పాచిపెంట: ప్రతి విద్యార్థీ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలని సాలూరు ఎమ్మెల్యే పి.రాజన్నదొర సూచించారు. ఈమేరకు మంగళవారం పి.కోనవలస గిరిజన గురుకుల పాఠశాలలో ఎమ్మెల్యే రాజన్నదొర జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం సమాజంలో మార్పుల దృష్ట్యా నడవడికలను అలవాటు చేసుకోవాలన్నారు. నేను చదువుకున్న రోజుల్లో అనేక ఇబ్బందులు పడుతూ లక్ష్యాన్ని సాధించానని ఇప్పుడు విద్యను అభ్యసించినందుకు మౌలిక వసతులు ఉన్నాయన్నారు. ప్రతి విద్యార్థి మీకు మీరుగా ఎందుకు వచ్చాం. ఏమి చేద్దాం, ఏమి చేయాలి అనే ప్రశ్నలు వేసుకుని లక్ష్య సాధనకు ముందు అడుగు వేయాలన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.


పి.కోనవలసలో పతాకావిష్కరణ అనంతరం వందనం చేస్తున్న ఎమ్మెల్యే రాజన్నదొర

నిమ్మలపాలెంలో 'దోమలపై దండయాత్ర'

కొత్తవలస రూరల్: నిమ్మలపాలెంలో సర్పంచ్ గొంప సత్యవతమ్మ ఆధ్వర్యంలో మంగళవారం దోమలపై దండయాత్ర నిర్వహించారు. గ్రామంలోని వీధులు, కాలువలు శుభ్రం చేశారు. దోమల మందును కాలువల్లో పిచికారీ చేయించారు. కార్యక్రమంలో కార్యదర్శి సత్యమూర్తి, టీడీపీ నేత గొంప దుర్గాఉమేష్, వియ్యంపేట పీహెచ్‌సీ సిబ్బంది ప్రసాద్, సత్యారావు, జ్యోతిపుష్ప తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కృష్ణాష్టమి వేడుకలు

శృంగవరపుకోట రూరల్: శ్రీకృష్ణ జన్మాష్టమిని గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బొడ్డవర, ధర్మవరంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులతో శ్రీకృష్ణుని వేషధారణ వేయించారు. చుక్కవానిపాలెంలో తప్పెట గుళ్ల కార్యక్రమం ఏర్పాటు చేశారు.

అవార్డు అందుకున్న రమణ

శృంగవరపుకోట: విధుల్లో ప్రతిభ చూపిన ఎస్.కోట లైన్‌మన్ ఎన్‌వీ రమణకు ఏపీఈపీడీసీఎల్ సీఎండీ ఎంఎం నాయక్ అవార్డు అందజేశారు. విశాఖపట్నం సీతమ్మధార కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన ఈ అవార్డు పొందారు.



అవార్డు స్వీకరిస్తున్న ఎన్‌వీ రమణ

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	: నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	: జయజానకి నాయక
న్యూపూర్ణ	: నేనే రాజు నేనే మంత్రి
రంజని	: ఫిదా
శివరంజని	: జయజానకి నాయక
హిమగిరి	: గౌతమ్‌నంద
సప్తగిరి	: లై
లీలామహల్	: జయజానకి నాయక
ఎన్‌సీఎస్	: నక్షత్రం

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3

నేనే రాజు నేనే మంత్రి, జయజానకి నాయక, లై, టాయిలెట్ (హిందీ)

సమాచారం

గ్యాస్ ఏజెన్సీ ఫోన్ నంబర్లు

సాయి ఏజెన్సీ	: 08922-234523
ఎన్‌సీఎస్‌ఏజెన్సీ	: 08922- 224177, 233578
ఎన్‌వీఆర్ ఏజెన్సీ	: 08922-225810
శ్రీనివాసా ఏజెన్సీ	: 08922-224301, 285288

ఆర్టీసీ సమాచారం

విచారణ కేంద్రం	08922 225333
ఫిర్యాదుల విభాగం	7382923726
అడ్వాన్స్ బుకింగ్	08922 234911
టోల్‌ఫ్రీ నంబరు	1800 200 4599

ఎమర్జన్సీ సర్వీసెస్

పోలీస్	100
ఫైర్	101
ఆపద సమయాల్లో	108
బాలల సంరక్షణ కోసం	1098
కేంద్రాసుపత్రి అంబులెన్స్	08922 272124
ఘోషాసుపత్రి అంబులెన్స్	8008553401

భక్తిశ్రద్ధలతో అష్టలక్ష్మీ పూజ

విజయనగరం టౌన్: పట్టణంలోని కల్కీ భగవాన్ ఆలయ సమీపంలో మంగళవారం రాత్రి అష్టలక్ష్మీ పూజలు వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం 6 గంటలకు నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగాయి.





తిరుమల ఆసుపత్రిలో జెండా ఎగురవేస్తున్న డాక్టర్లు, కోలగట్ల నివాసం వద్ద జెండా ఎగురవేస్తున్న వైసీపీ నాయకులు

రెపరెపలాడిన జాతీయ పతాకం

రింగురోడ్డు: ఆదిత్య ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులతో భారతమాత, నెహ్రూ, గాంధీ వంటి నేతల వేషధారణలు వేసి, నృత్య ప్రదర్శన చేశారు. డ్రాయింగ్, మ్యూజికల్ ఛైర్, గుడ్ హెండ్ రైటింగ్, బెస్ట్‌సాఫ్ట్ స్కిల్స్, వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఉమా నాయుడు, అకడమిక్ ఇన్‌చార్జి కళ్యాణి, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఎంఎస్ఎన్ కాలనీలో ఉన్న దేవికి నినోస్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు వేసి, అలరించారు. భరతనాట్యం, కూచిపూడి వంటి నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ కిషోర్,సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తిరుమల ఆసుపత్రిలో..

పట్టణంలోని తిరుమల ఆసుపత్రిలో జాతీయ జెండాను డాక్టరు కె.తిరుమలప్రసాద్ అవిష్కరించారు. అనంతరం ఆసుపత్రిలో పనిచేస్తున్న ఉద్యోగులకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నిరో ఫిజిషియన్ వి.నిర్మల, యురాలజిస్ట్ జె.శ్రీకాంత్, ఎనస్తిషియన్ పీఎస్‌వీ రామారావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు సీహెచ్ మహేష్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

విజ్ఞానభారతిలో...

దాసన్నపేట: పట్టణంలో బాబామెట్ట విజ్ఞాన భారతి పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను పాఠశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనువాసరావు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల కృషి ఫలితమే నేడు స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించుకుంటున్నామన్నారు. సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

త్యాగాల ఫలితమే...

త్యాగధనుల ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందని వైసీపీ జిల్లా వ్యవహారాల సమన్వయకర్త చిన్న శ్రీను, పార్టీ అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్‌లు అన్నారు. మంగళవారం విజయనగరంలోని కోలగట్ల నివాసంలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, యువత దేశాభివృద్ధికి పాటుపడాలని, ప్రపంచ దేశాల్లో భారత్ సాంకేతిక రంగంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చి, ప్రపంచ పటంలో నిలించిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పిల్లా విజయ్‌కుమార్, ఆశపు వేణు, నడిపేన శ్రీనువాసరావు, ఎస్‌వీవీ రాజేష్, పిల్లా పద్మావతి, గంటా చినతల్లి, పిలకా దేవి, బాలబ్రహ్మారెడ్డి, బొడ్డాన అప్పారావు, సోము కోటేశ్వరరావు, సత్తరపు శంకరరావు, ఎం.శ్రీను, పొట్నూరు వెంకటి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ..

దాసన్నపేట: పట్టణంలోని టౌన్‌సెంటర్ లేఅవుట్‌లోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పెద్దింటి జగన్మోహనరావు ఆధ్వర్యంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ నాయకులు సాధించిన స్వాంత్రత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుపై ఉందన్నారు. అటువంటి మహనీయులను స్మరించుకోవాలన్నా పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ భారతదేశాన్ని అన్నివిధాలా అభివృద్ధి పరిచి, ప్రపంచంలో అగ్రగామిగా నిలబెట్టేలా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాకలపాటి సన్యాసిరాజు, భవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి, సత్యమూర్తి, రేణుసింగ్, అశోక్, ముద్దాడ మధు, అచ్చిరెడ్డి, ఎస్ఎస్ భాషా, పాకలపాటి హర్షవర్ధన్, మజ్జి రమేష్, లక్ష్మీనరసింహం, లావణ్య, రామకృష్ణ, సతీష్, కూర్మారావు, సంతోష్, చాంద్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే దుప్పాడ గ్రామ పంచాయతీ కార్యాలయం జంక్షన్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు గ్రంధి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జాతీయ జెండాను పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్.రామకృష్ణనాయుడు, రాముడు, శ్రీనివాసరావు, ఆదియ్య మాస్టారు, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సత్తా ఆధ్వర్యంలో..

పట్టణంలోని ఆర్‌అండ్‌బీ సమీపంలో లోక్‌సత్తా కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బీశెట్టి బాబ్జీ జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా 34 కోట్లు మందికి పూర్తిసాయిలో విద్యా, వైద్యం, ఉపాధి లేదని, దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించేలా అడుగులు వేయడం లేదని ఆవేదన చెందారు. స్వాతంత్ర్యం వచ్చి 71 ఏళ్లు కావస్తున్నా.. ప్రజలకు మాత్రం వాటి ఫలాలు అందడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగభూషణం, కోటేశ్వరరావు, రాజారావు, రమేష్ అప్పారావు, చందరావు, భాస్కర్ నాగేశ్వరరావు, ఎర్నిబాబు తదితరులు పాల్గొన్నారు

కంటోన్మెంట్ బాప్టిస్టు చర్చ్ ఆధ్వర్యంలో

పట్టణంలోని కంటోన్మెంట్ బాప్టిస్ట్ చర్చి సంఘం కార్యదర్శి సీహెచ్‌డీ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో చైర్మన్ డాక్టర్ బి.మసిలామణి చర్చి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మసిలామణి మాట్లాడుతూ, స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో సంఘం సామాజిక పరమైన బాధ్యత కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.





విజయనగరంలో జెండా ఎగురవేస్తున్న బీజేపీ, లోక్‌సత్తా నాయకులు

గ్రంథాలయం ప్రారంభం

గరివిడి: గరివిడిలో గల టీచర్స్ కాలనీలో మంగళవారం చందక శ్రీను మెమోరియల్ ట్రస్టు ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని వ్యాపారవేత్త డి.శంకర్‌లాల్ శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాకాడ గోపి, శ్రీను సోదరులు సొంత నిధులు వెచ్చించి, గ్రంథాలయాన్ని నిర్మించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎస్.శ్రీనువాస్, సహాయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఉప్పు శ్రీనువాసరావు, బి.సీతారామరాజు, బి.రాము మాస్టార్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు సహాయ పార్కు వద్ద స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు.


విద్యార్థులను సత్కరిస్తున్న బెల్లాన

ఉత్తమ విద్యార్థులకు సన్మానం

చీపురుపల్లి: ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన మండలానికి చెందిన విద్యార్థులకు మంగళవారం వైసీపీ జిల్లా అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్ సత్కరించారు. రాష్ట్రంలో తృతీయ స్థానం సాధించిన రెడ్డి రాంబాబు, మండల స్థాయిలో మొదటి ర్యాంకులు సాధించిన పి.అఖిల, సూరు అమృత్‌లను సన్మానించి, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ, నిరంతర కృషి, పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని అన్నారు. ప్రతి విద్యార్థికీ లక్ష్యం అనేది ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయకులు జగదీష్, మహంతి ఉమా, సూరు దీప, లయన్స్ క్లబ్ ప్రతినిధి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నియంత్రణకు ప్రచారం



చీపురుపల్లి సమీపంలో ఏర్పాటు చేసిన కటౌట్

చీపురుపల్లి: వేగం నియంత్రణ, ప్రమాదాలు తగ్గించడానికి పోలీస్ శాఖ వినూత్న ప్రచారం చేస్తుంది. ప్రమాద ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీస్ కటౌట్లతో పాటు నెమ్మదిగా వెళ్లాలని సూచించే బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. విజయనగరం - రాజాం రోడ్డులో గుర్ల నుంచి చీపురుపల్లి వరకు ప్రమాదకర మలుపులు ఉన్నాయి. అసలే ఈ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. ఇప్పటికే వేగం వలన పలు ప్రమాదాలు కూడా జరిగాయి. దీంతో రోడ్డుకిరువైపులా భారీ కటౌట్లు ఏర్పాటు చేశారు.

రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత వైద్యశిబిరం

బొబ్బిలి: రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు ఈనెల 17న ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు బొబ్బిలి ఎంప్లాయిస్ యూనియన్ శాఖ అధ్యక్షుడు కర్రి సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, గుంటూరుకు చెందిన ఎముకల వైద్య నిపుణుడు శివారెడ్డి హాజరై, వృద్ధులకు వైద్యసేవలు అందిస్తారని తెలిపారు. కీళ్లనొప్పులు, ఇతర ఎముకల సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు హాజరుకావాలని ఆయన కోరారు.

వంటపాత్రల పంపిణీ

రామభద్రపురం: సమయపాలన పాటించాలని రామభద్రపురం సర్పంచ్ చొక్కాపు సుశీల అంగన్‌వాడీ సిబ్బందికి సూచించారు. మంగళవారం పంచాయతీ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలకు వంట పాత్రలు, పిల్లలకు కుర్చీలు, గ్లాసులు, కంచాలు అంద జేశారు. ఈ సందర్భంగా ఈవో ప్రసాదరావు మాట్లాడుతూ, అంగన్‌వాడీలను బలోపేతం చేసి, చిన్నారులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని కోరారు. మాట్లాడుతూ, కేంద్రాల్లో మెనూ పాటించాలని సూచించారు.

ఉపాధ్యాయులకు సన్మానం

తెర్లాం: ఉద్యోగులు ఉత్తమ సేవలందిస్తే వారికి అవే పురస్కారాలు అని ఎంఈవో ఎ.త్రినాథరావు అన్నారు. మంగళవారం పణుకువలస మండల ప్రాథమిక పాఠశాల ఆవరణలో బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేశారు.




చీపురుపల్లిలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే, నేతలు, పేరిపిలో బహుమతులు అందిస్తున్న ఎంఈవో, గుర్లలో జెండా ఎగుర వేస్తున్న నేతలు

మహానుభావుల పోరాట ఫలమే స్వాతంత్ర్యం

● ఎమ్మెల్యే కిమిడి మృణాళిని ● వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవం ● రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

చీపురుపల్లి: ఎందరో మహానుభావుల పోరాటంతోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ఎమ్మెల్యే కిమిడి మృణాళిని అన్నారు. మంగళవారం చీపురుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాల, తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో జాతీయ జెండాను ఎమ్మెల్యే ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయా సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ, మహనీయులను ఎప్పుడు మరిచిపోకూడదని, వారి అడుగుజాడల్లో నడిచి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, ఎంపీపీ కాంతమ్మ, ఆర్‌ఈసీఎస్ ఛైర్మన్ దన్నాన రామచంద్రుడు, టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు కామునాయుడు, పాఠశాలల సిబ్బంది, తహసీల్దార్ ప్రసాద్ పాత్రో తదితరులు పాల్గొన్నారు.

అలాగే స్వాతంత్ర్య దినోత్సవాన్ని వాడవాడలా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండా ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో, మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో ఇన్‌చార్జి న్యాయమూర్తి ఎం.వెంకటశేషమ్మ, ఎంపీపీ రౌతు కాంతమ్మ, చీపురుపల్లి కార్యాలయంలో సర్పంచ్ మీసాల సరోజిని, ఆర్‌ఈసీఎస్, ఏఎంసీ కార్యాలయాల్లో ఛైర్మన్లు దన్నాన రామచంద్రుడు, పేరిచర్ల సీతారామరాజు త్రివర్ణ పతకాన్ని ఎగుర వేశారు. వైసీపీ పట్టణ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్, సమన్వయకర్త మజ్జి శ్రీనువాసరావులు జాతీయ జెండాను ఎగుర వేశారు.

గుర్ల: స్వాతంత్ర్యం వేడుకలు మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, పీహెచ్‌సీ, జడ్పీ పాఠశాల బాలికల, గురుకుల పాఠశాల, వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ జమ్ము సత్యం, జడ్పీటీసీ పద్మినిలు మాట్లాడుతూ, రైతులు శ్రేయస్సే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గుర్ల సర్పంచ్ కిల్లారి వెంకటలక్ష్మి, తహసీల్దార్ ఆదిలక్ష్మి, ఎంపీడీవో రవికుమార్, వైద్యాధికారి చండీప్రియ, ఎస్ఐ ఎస్.రవి, టీడీపీ మండల అధ్యక్షుడు వెన్నె సన్యాసినాయుడు, ఎంఈవో భానుప్రకాష్, ఏవో అనురాధ, నేతలు షైమావతి, పతివాడ సీతారాములు, కిరణ్‌కుమార్, కిల్లారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లి రూరల్: స్వాతంత్ర్య వేడుకలు మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పీకే పాలవలస, పేరిపి, మెట్టపల్లి తదితర పాఠశాలల్లో ఆయా సర్పంచ్‌లు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. జాతీయ నాయకులను గుర్తించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు ఎలకల అప్పారావునాయుడు, ఎంపీటీసీ కలిశెట్టి పద్మావతి, కె.సత్యన్నారాయణ, పేరిపి హెచ్ఎం మీసాల అప్పలనాయుడు, మండల విప్ మోపాడ తేజేశ్వర రావు పాల్గొన్నారు.

మెరకముడిదాం: ప్రతి పౌరుడికీ దేశభక్తి అవసరం అని ఎంపీపీ తాడ్డి సన్యాసినాయుడు పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన ఎంపీపీ మాట్లాడారు. అలాగే కేజీబీవీలో జెండా ఆవిష్కరణ చేశారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ పి.సింహాచలం, టీడీపీ నాయకుడు రెడ్డి గోవిందనాయుడు, ఎంపీడీవో జగన్నాథరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే చినబం

ప్రతి ఒక్కరికీ దేశభక్తి అవసరం

టుపల్లి, శింగవరం, పతివాడపేట పాఠశాలల విద్యార్థులకు జడ్పీటీసీ మాజీ సభ్యుడు కొట్ల విశ్వేశ్వరరావు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.

గర్భాం ఎస్‌ఎంఎస్ పరిశ్రమలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమ డైరెక్టర్ వాకాగ గోపి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పరిశ్రమలోని వందలాది మంది కార్మికులు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ సిబ్బంది పప్పల శ్రీనువాసరావు, ఉప్పు శ్రీను, గోపిరాజు తదితరులు పాల్గొన్నారు.


మండల కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

గరివిడి: మండలంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలోను, తాటిగూడ, తోండ్రంగి జడ్పీ ఉన్నత పాఠశాల్లో జడ్పీ వైస్ ఛైర్మన్ బలగం కృష్ణమూర్తి జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాత్మా గాంధీ, వల్లభాయ్ పటేల్, అల్లూరి సీతారామ రాజు వంటి మహనీయుల త్యాగాల ఫలితం, పోరాటాల పుణ్యమాని దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. వారి ఆశయాలు సాధన కోసం ప్రతి

జాతీయ జెండా రెపరెపలు

ఒక్కరూ కృషి చేయాలన్నారు. అలాగే తహసీల్దార్, పీహెచ్‌సీ కార్యాలయాల్లో ఎంపీపీ పైల సింహాచలం జెండా ఆవిష్కరించారు. జాయింట్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పోలీస్ స్టేషన్‌లో, రిక్షా కాలనీలో ఎస్ఐ శ్రీనువాస్ జెండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ పైల బలరాం, వైస్ ఎంపీపీ బలగం వెంకటరావు, టీడీపీ నాయకులు కింతాడ రవికుమార్, బలగం శ్రీనివాస్, అడపా సూర్యనారాయణ, ఎంపీడీవో పి.రామారావు, తహసీల్దార్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


గరివిడిలో జెండా ఆవిష్కరణ

‘తెంటు’ సేవలు మరువలేనివి

బాడంగి: మాజీ ఎమ్మెల్యే, దివంగత తెంటు జయప్రకాశ్ సేవలు మరువలేనివని ఆయన తనయుడు, టీడీపీ ఇన్‌చార్జి తెంటు లక్ష్మునాయుడు అన్నారు. మంగళవారం టీడీపీ బంగ్లాలో జయప్రకాశ్ జయంతి నిర్వహిం చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. అనంతరం లక్ష్మునాయుడు మాట్లాడుతూ, తన తండ్రి నైతిక విలువలకు పెద్దపీట వేశారని, ప్రభుత్వ ఫలాలు నేరు పేదలకు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అనంతరం పిన్నవలసలో పేద లకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ బి.లక్ష్మి, సర్పంచ్ పాపినాయుడు, మాజీ సర్పంచ్ బాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే వసుధ ఫౌండేషన్ సమకూర్చిన పుస్తకాలు, పెన్నులను ముగడ పాఠశాల విద్యార్థులకు తెంటు లక్ష్మునాయుడు పంపిణీ చేశారు.

చీపురుపల్లిలో సినిమాలు

అనురాగ్	- జయ జానకీ నాయక
అమోఘ్	- నేనే రాజు నేనే మంత్రి
వంశీ	- లైన్
విష్ణు	- పిదా
నటరాజ్	- గౌతమ్ నంద

ఎస్సీ, ఎస్టీ న్యాయవాదుల సదస్సుకు తరలిరండి

కొత్తవలస : కాకినాడలో ఈనెల 26న నిర్వహించనున్న సదస్సుకు ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులు తప్పనిసరిగా హాజరుకావాలని కొత్తవలస న్యాయవాద సంఘ ప్రతినిధులు డి.శ్రీనివాస్, ఎం.అప్పారావు, గాడి వాసు, గుర్రాల రాంబాబు, పి.ఉమాదేవి పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు మంగళవారం గోడపత్రిక విడుదల చేశారు. సదస్సులో ఎస్సీ, ఎస్టీల సమస్యలపై పూర్తిస్థాయిలో చర్చిస్తారని చెప్పారు.


గోడపత్రిక విడుదల చేస్తున్న న్యాయవాదులు

న్యాయవాదులకు రూ.6లక్షల పరిహారం చెల్లించాలి

కొత్తవలస : న్యాయవాదులు పదవీ విరమణ చేసినా, మృతి చెందినా రాష్ట్ర బార్ కౌన్సిల్ రూ.6 లక్షల పరిహారం ఇవ్వాలని కొత్తవలస న్యాయవాద సంఘం అధ్యక్షుడు కె.మహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎంవీఎస్ గిరిబాబు కోరారు. మంగళవారం వారు విలేఖరులతో మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర బార్ కౌన్సిల్ ప్రకటించిన రూ.4లక్షల పరిహారం న్యాయవాదుల కుటుంబాలను ఆదుకునేందుకు సరిపోదన్నారు. కార్యక్రమంలో న్యాయవాద సంఘం ప్రతినిధులు డి.శ్రీనివాస్, చలుమూరి రామచంద్రప్రసాద్, గొడుగుల మహేంద్ర, నందిపల్లి శ్రీరామమూర్తి, కేహెచ్ రాజారావు, చల్లా వెంకటరావు పాల్గొన్నారు.

కొత్తవలసకు మినీ స్టేడియం మంజూరు చేయండి

కొత్తవలస: కొత్తవలసలో మినీ స్టేడియం ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి చేయాలని జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఛైర్మన్ గొరపల్లి జయప్రకాష్, కొత్తవలస స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అధ్యక్షుడు గొడుగుల మహేంద్ర కోరారు. మంగళవారం వారు విలేఖరులతో మాట్లాడారు. కొత్తవలస నుంచి ప్రతి ఏడాది ఎంతోమంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై మంచి పేరు తీసుకు వస్తున్నారన్నారు. వివిధ క్రీడలకు ఒకే దగ్గర శిక్షణ పొందాలంటే మినీ స్టేడియం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై ఎమ్మెల్యే దృష్టి పెట్టి నిధులు మంజూరు చేసేలా కృషి చేయాలని కోరారు.


మృతుడి భార్య లక్ష్మికి సొమ్ము అందజేస్తున్న ఏపీఎం

చంద్రన్న బీమా తక్షణ సాయం అందజేత

దబ్బిరాజుపేట(వేపాడ) : దబ్బిరాజపేటలో మంగళవారం ఆకస్మాత్తుగా మృతిచెందిన ఉల్లూరి అప్పారావు(37) కుటుంబానికి చంద్రన్న బీమా తక్షణసాయం రూ.5,000 అందజేసినట్టు వెలుగు ఏపీఎం వెంకటరమణ తెలిపారు. రూ.25,000లను నామినీ బ్యాంకు ఖాతాలో జమ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మజ్జి.వెంకట రమణ, గ్రామ పెద్ద కోన సత్యం, బీమామిత్ర లక్ష్మి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

లక్కవరపుకోట : విద్యార్థులకు ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు మరువలేనివని దాసుళ్లపాలెం సర్పంచ్ గోవిందమ్మ అన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న బాదిరెడ్డి వెంకటరావును మంగళవారం యువజన నేత రామెళ్ల శివాజీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్ద ముచ్చకర్ల అప్పలరాజు, ఎంఈవో కూర్మారావు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోమాతకు పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు

లక్కవరపుకోట : కృష్ణాష్టమి సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, రాంప్రసాద్ దంపతులు వేద పండితుడు శ్రీహరిశర్మ ఆధ్వర్యంలో గోపూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాలు పడి పంటలు బాగా పండాలని పూజలను చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో నేతలు మల్లా రామకృష్ణ, రాయవరపు చంద్రశేఖర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

సరస్వతీదేవి విగ్రహం ఆవిష్కరణ

ఖాసాపేట(లక్కవరపుకోట) : చిన్నారులంతా ఉన్నత శిఖరాలకు ఎదగాలని టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త కోళ్ల బుచ్చిఅప్పలరాంప్రసాద్ అన్నారు. మంగళవారం ఆయన ఖాసాపేటలోని ప్రాథమిక పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జెండాను ఎగరవేసి, చిన్నారులకు మిఠాయిలను పంచిపెట్టారు. కార్యక్రమంలో విశాఖ డెయిరీ డైరెక్టర్ కోళ్ల కాటమయ్య, ఎంపీటీసీ సభ్యురాలు కె.శోభ, నేతలు సీహెచ్ పైడితల్లినాయుడు, కె.కృష్ణ, జాగరపు ఆదినారాయణ, చొక్కాకుల తులసి తదితరులు పాల్గొన్నారు.


సరస్వతీదేవి విగ్రహానికి పూజలు చేస్తున్న రాంప్రసాద్

త్యాగధనులను స్మరిద్దాం

● ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ● గ్రామగామాన ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు


తహసీల్దార్ కార్యాలయంలో జాతీయపతాకం ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

శృంగవరపుకోట/రూరల్ : స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగ ధనులను గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. మంగళవారం ఆమె ఎస్.కోట తహసీల్దార్ కార్యాలయంలో త్రివర్ణ పతాకా న్ని ఆవిష్కరించారు. ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవ వంద నాన్ని స్వీకరించారు.

● ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ రెడ్డి వెంకన్న, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అంబటి లక్ష్మి, ప్రభుత్వ పాఠశాలల్లో ఎంపీటీసీ సభ్యులు జెండా ఎగురవేశారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో జెండా పండగ ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది. గిరిజన ఆశ్రమ పాఠ శాలలో విద్యార్థులకు పోలీసులు పాదరక్షలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఐ బండారు రమణమూర్తి, ఎస్ఐలు అబ్దుల్ మారూఫ్, ఎ.నరేష్ పాల్గొన్నారు. సర్వేపల్లి విద్యానికేతన్‌లో విద్యార్థుల పిరమిడ్‌ల ప్రదర్శన ఆకట్టుకుంది. కేంబ్రిడ్జి పాఠశాల విద్యార్థులు జాతీయ నేతల వేషధారణలతో ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీ సాగించారు. పాఠశాల నిర్వాహకులు ఇందుకూరి రఘురాజు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మహాత్ముని విగ్రహానికి విన్నపం..

రాజకీయాలకతీతంగా మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని ఏపీ మహిళా సమైక్య సభ్యులు మద్ది మాణిక్యం, పార్వతి, సుధ తదితరులు ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు.


సీతారాంపురంలో జాతీయజెండా ఎగుర వేస్తున్న ఎంపీటీసీ సభ్యురాలు దోకుల రాధ


జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్

జామి: జామి మండలంలో స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పారసాన అప్పయమ్మ జెండా ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆనందరావు జెండా ఎగురవేసి పోలీసుల వందనాన్ని స్వీకరించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రాజు, పీహెచ్‌సీలో ఛైర్మన్ వి.రామావతారం జెండా ఎగురవేశారు. భీమసింగి సుగర్ ఫ్యాక్టరీలో ఎండీ నారాయణరావు జెండా ఆవిష్కరించారు. కుమారం కేజీబీవీ, అలమండ బాలుర, బాలికల, లొట్లపల్లి, జామి జడ్పీ ఉన్నత పాఠశాలల్లో జడ్పీటీసీ సభ్యుడు బండారు పెద్దబాబు జెండాను ఎగురవేశారు. జామి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఇప్పాక వెంకట త్రివేణి జెండా ఆవిష్కరించారు.


జెండా ఎగరవేస్తున్న ఎంపీపీ వెంకటరమణమూర్తి

లక్కవరపుకోట : ప్రతి పేదవాడికి స్వాతంత్ర్య ఫలాలు అందేందుకు అందరం కృషి చేయాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈసందర్భంగా ఆమె విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొల్లు వెంకటరమణమూర్తి జెండాను ఎగురవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. గ్రామగ్రామాన స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమాల్లో జడ్పీటీసీ సభ్యుడు ఈశ్వరరావు, సర్పంచ్ సంఘం నాగమణి, వైస్ ఎంపీపీ మల్లా కొండమ్మ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీపీ, తహసీల్దార్

వేపాడ : వేపాడ మండలంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దాసరి లక్ష్మి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వి.పద్మావతి ,పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కృష్ణమూర్తి,జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఎంజే వర్మ, పీహెచ్‌సీలో వైద్యాధికారి వీరభద్రరావు, గురుకు ల పాఠశాలలో ప్రిన్సిపాల్ జయశ్రీ, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ ప్రభాకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దబ్బిరాజుపేట, చామలాపల్లిలో వైస్ ఎంపీపీ గళ్ల శ్రీరాములనాయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. దబ్బిరాజుపేటలో హెచ్‌ఎం తాడి రాంబాబు బూట్లను విద్యార్థులకందజేశారు. గ్రామగ్రామాన త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. పాటూరులో గ్రామస్థుడు కె.సత్యం సమకూర్చిన దుస్తులను విద్యార్థులకు సర్పంచ్ ఉమాశంకరి, ఎంపీటీసీ సభ్యురాలు గళ్ల దంతేశ్వరి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేసి బదిలీపై వెళ్లి పి.సత్యనారాయణను సన్మానించారు.


కొత్తవలస కేజీబీవీ పాఠశాలలో దేశభక్తి గీతాలను ఆలపిస్తున్న విద్యార్థినులు


కొత్తవలస కోర్టులో జెండా ఎగురవేస్తున్న జడ్జి

కొత్తవలస : కొత్తవలసలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి ప్రదీప జెండాను ఎగురవేశారు. తహసీల్దార్, మండలపరిషత్, మోడల్ స్కూల్ వద్ద ఎంపీపీ పి.రాజన్న, జడ్పీటీసీ సభ్యురాలు కోళ్ల రమణమ్మ జెండా ఆవిష్కరించారు. పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అలేఖ్య, పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ బి.లలిత, అగ్నిమాపక కేంద్రం ఆవరణలో అధికారి జి.తాతారావు, పశుసంవర్ధక శాఖ ఏడీ కార్యాలయం వద్ద ఏడీ టీపీ మనోజ్‌కుమార్, పీహెచ్‌సీ ఆవరణలో వైద్యాధికారి టి.గార్గీదేవి జెండా ఎగురవేశారు. కొత్తవలస జంక్షన్‌లో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు లెంక రామన్నపాత్రుడు జెండా ఆవిష్కరించారు. కొత్తవలస హైస్కూల్‌లో టాయిలెట్ల పూర్తికి సర్పంచ్ రూ.10 వేల విరాళాన్ని అందజేశారు. పీహెచ్‌సీలో ఉత్తమ సేవలందించిన 12 మంది సిబ్బందికి ఛైర్మన్ కనకాల శివ మెమెంటోలను అందజేశారు. తుమ్మికాపల్లిలోని వాగ్దేవి విద్యాసంస్థలు, అమరావతి స్కూల్‌లో కరస్పాండెంట్ కోటిన మహేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. అమర్,కౌముది, విజ్ఞానభారతి పాఠశాలలో జెండాలనవిష్కరించి విద్యార్థులతో విచిత్ర వేషధారణలు వేయించారు. కొత్తవలస పంచాయతీ కార్యాలయంలో సిబ్బందికి రెండు జతల దుస్తులు, తువ్వాళ్లు పంపిణీ చేశారు.

కొత్తవలస రూరల్: కొత్తవలస మండలంలోని గ్రామాల్లో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. నిమ్మలపాలెంలో గొంప దుర్గాఉమేష్, దేవాడలోని అమరావతి పాఠశాలలో కోటిన మహేష్, మంగళపాలెంలో సర్పంచ్ కోరిబిల్లి భూలక్ష్మి, జగ్గారావు, బలిఘట్టంలో కొరుపోలు అప్పారావు, వియ్యంపేట పీహెచ్‌సీలో డాక్టర్ సుబ్రహ్మణ్యం, జడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం ఆర్‌సీహెచ్ సత్యనారాయణ, జిందాల్ పాఠశాలలో ప్రిన్సిపల్ నాగరాజేశ్వరి, కేజీబీవీ పాఠశాలలో ఎస్‌వో ప్రవీణ, దేశపాత్రునిపాలెం విద్యామందిర్ వద్ద గ్రామ యువకుల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. శారదా పరిశ్రమ ఆధ్వర్యంలో సమీప గ్రామాల్లోని 10 పాఠశాలల విద్యార్థులకు స్వీట్లు, ఉపకరణాలను పంపిణీ చేశారు. జిందాల్ పరిశ్రమలో యాజమాన్య ప్రతినిధులు దినేష్‌శర్మ, నాగరాజు, గోపాలకృష్ణ ఆధ్వర్యంలో స్వాత్రంత దినోత్సవం నిర్వహించారు. కార్మికులు, కార్మిక సంఘ నేతలు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరానికి విశేషస్పందన

గంట్యాడ: నందాంలోని ఆశ్రయ బ్లడ్ డోనర్స్ క్లబ్, ఆదర్శ యువ జన సంఘం సంయుక్తంగా మంగళవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరాన్ని ప్రముఖ రక్తదాత బి. రామకృష్ణ ప్రారంభించారు. ఈమేరకు శిబిరంలో 30 మంది యువకులు రక్తం దానం చేశారు. కార్యక్రమంలో నందాం, పైడినాయుడు, లక్ష్మణరావు, సురేష్, గణేష్, మన్మథరావు పాల్గొన్నారు.

రెపరెపలాడిన జాతీయ పతాకం



బొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పతాకావిష్కరణ...



గజపతినగరం మండల పరిషత్ కార్యాలయంలో..



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కె. ఎ. నాయుడు

గజపతినగరం రూరల్: నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, సంస్థల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈమేరకు మండల రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలకు ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీడీపీ హయాంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, జడ్పీటీసీ సభ్యుడు మక్కువ శ్రీధర్, తహసీల్దార్ బి.శేష గిరిరరావు, సర్వేయర్ రాజు, ఆర్.ఐ.సంజీవ రావు తదితరులు పాల్గొన్నారు.● జ్యుడిషియల్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో న్యాయమూర్తి పి.నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. నాగభూషణరావుతో పాటు పలువురు సీనియర్ న్యాయ వాదులు పాల్గొన్నారు. ● మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణ వేణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, ఎంఈవో విమలమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు జి. గోవిందరావు, రావి శ్రీధర్, ఈవోపీఆర్డీ జనార్దనరావు, సీహెచ్‌సీ చైర్మన్ ఎం.వెంకటరావు పాల్గొన్నారు.

●మాజీ మంత్రి పడాల అరుణ తన స్వగృహం ఎదుట జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కంది తిరుపతి నాయుడు, లక్ష్మునాయుడు పాల్గొన్నారు.● బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పీవీవీ. గోపాలరాజు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో ప్రముఖ వైద్యుడు వి. కృష్ణారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రెడ్డి పావని, పులిరాజు, కుమార్ పాల్గొన్నారు. ● స్థానిక సహకార వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో సంఘ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు కార్యక్రమంలో మండల రామకోటి, సీఈవో నారాయణ రావు పాల్గొన్నారు.● పోలీస్‌స్టేషన్‌లో సీఐ లీలారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐ పి.వరప్రసాద్ పాల్గొన్నారు. ●ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఎస్ఐలు భాస్కరరావు, మన్యాలు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నల్లదుస్తులతో ఏఈవోలు నిరసన తెలిపారు.● ప్రభుత్వ ఆస్పత్రిలో చైర్మన్ ఎం.వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ కె.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.● వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏడీఏ అన్నపూర్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

బొండపల్లిలో..

బొండపల్లి మండలంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది. మండల పరిషత్ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయాల్లో ఎంపీపీ ఎల్లమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జడ్పీ హైస్కూల్ బొండపల్లిలో జడ్పీటీసీ సభ్యుడు బండారు బాలాజీ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సుదర్శన్ జెండాను ఎగురవేశారు. దేవుపల్లి కేజీబీవీ ,ఎస్ఆర్ హైస్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ ఎల్లమ్మ, జడ్పీటీసీ సభ్యుడు బాలాజీ, తహసీల్దార్ బాపిరాజు, ఎంపీడీవో ప్రకాశరావు, ఉప తహసీల్దార్ శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ రవికుమార్, ఎంఈవో సింహాచలం, దళిత నాయకులు బగ్గ ఎర్రయ్య తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రమణమూర్తి, ఆర్ఐ సతీష్, ఏపీవో రవి బాబు, జూనియర్ సహాయకులు తిరుపతి రావు, పీఆర్ జేఈ అప్పలనాయుడు ఉన్నారు.

గంట్యాడలో..

మండలంలో స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దారు కార్యాలయాల్లో ఎంపీపీ దేవుడమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పశువైద్యశాల, పోలీసు స్టేషన్, విద్యాశాఖ, ఐసీడీఎస్, వ్యవసాయశాఖ కార్యాలయాల ఎదుట జెండాను ఆవిష్కరించారు. వసతిగృహం, జడ్పీ పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు రమేష్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.



గజపతినగరంలో ప్రొహిబిషన్-ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో..





బొండపల్లిలో సంకల్ప ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీవో.. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు

మౌలిక సదుపాయాల కల్పనపై విద్యార్థుల సర్వే



బోనంగిలో విద్యార్థులతో ఇంజినీరింగ్ స్టూడెంట్స్

గంట్యాడ: ఆదిత్య ఇంజినీరింగ్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ కళాశాలకు చెందిన విద్యార్థులు మంగళవారం బోనంగిలో మౌలిక సదుపాయాల కల్పనపై సర్వే నిర్వహించారు. విద్యార్థులు ఇంటింటా తిరిగి గ్రామస్థుల నుంచి వివరాలు సేకరించారు. ప్రధానంగా గ్రామాభివృద్ధికి కావల్సిన సదుపాయాలపై దృష్టి సారించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక పాఠశాల విద్యార్థులకు చాక్‌లైట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ సత్యారావు, ఎంపీటీసీ సభ్యురాలు భారతితో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

'అవినీతి రహితంగా సాగండి'



మాట్లాడుతున్న ఈవోపీఆర్డీ జనార్దనరావు

పురిటిపెంట (గజపతినగరం రూరల్) : క్విట్ ఇండియా ఉద్యమానికి 71 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో అవినీతి రహితంగా గ్రామాల అభివృద్ధి చేపట్టాలని ఈవోపీఆర్డీ జనార్దనరావు సూచించారు. ఈమేరకు మంగళవారం పురిటిపెంట పంచాయితీ కార్యాలయంలో గ్రామపెద్దలు, పలువురు ప్రజాప్రతినిధులతో ప్రజాపాలన, గ్రామాలభివృద్ధి తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. సర్పంచ్ మండల సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు గారతవుడు, బూడి వెంకటరావుతో పాటు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

విజయనగరం టౌన్: పట్టణంలోని ఆరోవార్డులోని పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రాజేష్, టీడీపీ నాయకుడు ఎం.ముత్యాలరావులతో కలిసి విద్యార్థులకు బ్యాగులు, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం వార్డులో ఏర్పాటు చేసిన మంచినీటి బోరింగును ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ త్యాగధనుల పోరాటమే స్వాతంత్ర్య ఫలాలని చెప్పారు. కార్యక్రమంలో ఆరో వార్డు టీడీపీ నాయకులు సుధా శ్రీనివాస్, వడ్డి రవికుమార్ పాల్గొన్నారు.


మున్సిపల్ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న చైర్మన్ రామకృష్ణ, జెండా ఎగురవేస్తున్న ఐవీపీ రాజు, విద్యార్థుల వేషధారణలు, బ్యాగులు ఇస్తున్న దృశ్యం

మువ్వన్నెల రెపరెపలు

● ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాలు, కార్యాలయాల్లో పంద్రాగస్టు వేడుకలు ● ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జెండా పండుగ అంబరాన్ని తాకింది. విజయనగరం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ ఆవిష్కరించారు. కమిషనర్ కనకమహాలక్ష్మీతో పాటు, మున్సిపల్ కౌన్సిలర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎంతోమంది త్యాగవీరుల ఫలితమే స్వాతంత్ర్యమన్నారు. ప్రగతి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. టీడీపీ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు పెద్దింటి అప్పారావు, అప్పలరాజు, రెడ్డి, ప్రకాష్, నారాయణ, రాజినాయుడు, తిరుపతిరావు, ప్రసాద్‌రావు, దుర్గాప్రసాద్, సూరిబాబు, పైడిరాజు, సీతామహాలక్ష్మీ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే లంకవీధిలోని రక్షణ సెక్యూరిటీ సంస్థ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో రక్షణ సెక్యూరిటీ అధినేత గార శ్రీనివాసరావు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో..

విజయనగరం రూరల్: పట్టణ శివారులోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధనకు ఎంతోమంది ప్రాణాలర్పించారన్నారు. వారి కృషి ఫలితంగా వచ్చిన స్వాతంత్ర్యాన్ని మనం అనుభవిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రిటైర్డు ఉద్యోగికి సన్మానం

దాసన్నపేట: పట్టణంలోని కేఎల్‌పురం రాధాకృష్ణ ఆలయ సమీపంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు జి.పార్థసారధి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు లచ్చినాయుడు, కన్నంనాయుడు, భాస్కరరావు, కేవీ రమణమూర్తి, దాలిబాబు, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విశ్రాంత సైనిక ఉద్యోగి కృష్ణారావును సన్మానించారు.

రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ ఆధ్వర్యంలో..

పూల్‌బాగ్‌లోని అంధుల పాఠశాలలో పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు రంజిత్ ఓఫీర్ పిలుపుమేరకు జిల్లా క్రైస్తవ పరిషత్ అధ్యక్షురాలు రేగేటి స్వర్ణలత, ఒపేర్ మినిస్ట్రీస్ జిల్లా అధికార ప్రతినిధి గంటిబోయిన జాషువా ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. కార్యక్రమలో పరిషత్ ప్రతినిధులు ఎ.బాలశివాజీ, సంధ్యా, మామిడి వెంకటరమణ, బి.జ్ఞాననందం, అర్జున్, ఆంద్రేయ, నాగార్జున, ఐజాక్ పాల్గొన్నారు.

పోలీసు శిక్షణా కళాశాలలో..

స్వాతంత్ర్యం సాధించడంలో సమరయోధులు చేసిన త్యాగాలను విద్యార్థులు తెలుసుకోవాలని పోలీసుశిక్షణా కళాశాల ప్రిన్సిపాల్ రాజశిఖామణి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం మంగళవారం కొత్తాగ్రహారంలోని గుంటూరు సుజాత విద్యా సంస్థలు ఆధ్వర్యంలో డైరెక్టర్ బి.ఎ.రావు అధ్యక్షతన నిర్వహించారు. ప్రిన్సిపాల్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ పైడిరాజు, వెంకటరావు, ఎం.అనిల్, ఉమామహేశ్వరరావు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో...

పట్టణంలోని నాలుగోతరగతి ఉద్యోగుల సంఘ భవనంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏపీఎన్జీవో జిల్లా శాఖ అధ్యక్షుడు బి.ఎస్.ఆర్.ప్రభూజీ ఇక్కడ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.లక్ష్మణరావు, మువ్వల గంగాప్రసాదరావు, కె.శేషావతారం పాల్గొన్నారు. అలాగే పూల్‌భాగ్‌లోని ఎంఆర్ పీజీ కళాశాలలో సంచాలకులు ఐ.భాస్కరరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల త్యాగాలతో స్వాతంత్ర్య సిద్ధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


ఎంఆర్ పీజీ కళాశాలో జెండా ఎగురవేస్తున్న దృశ్యం

విద్యా సంస్థల్లో జెండా పండుగ

పట్టణంలోని త్రిశూల్ రమణ పబ్లిక్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవం వైభవంగా జరిగాయి. జాతీయ జెండాను స్కూల్ కరస్పాండెంట్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం స్కూల్ విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో వారు చేసిన సేవలను వివరించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు బిస్కెట్లు, స్వీట్లను పంపిణీ చేశారు. అలాగే రెండో వార్డు మున్సిపల్ పాఠశాలలో ఘనంగా జెండా పండుగ నిర్వహించారు. జాతీయ పతాకాన్ని మున్సిపల్ కౌన్సిలరు మురగడాపు పార్వతీ ఆవిష్కరించారు. క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే 39వ వార్డులోని మున్సిపల్ పాఠశాలలో హెచ్‌ఎం అచంట మణి జెండా ఎగురవేశారు. ఫోర్టుసిటీ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. జాతీయ జెండాను స్కూల్ ప్రిన్సిపాల్ రవి కె.మండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో డైరక్టరు మధు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.


పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో నివాళి అర్పిస్తున్న ప్రిన్సిపాల్, అంధ విద్యార్థులతో క్రైస్తవ పరిషత్ సభ్యులు, విజ్ఞానభారతిలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

నగరంలో భారీ వర్షం

విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలో మంగళవారం భారీ వర్షం కురిసింది. ఉదయం వేసవిని తలపించే ఎండ ఉండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో వాతావరణం ఒక్కసారిగా మారింది. రెండు గంటల పాటు భారీగా వర్షం పడింది. ఉదయం ఎండవేడిమితో ఇబ్బందులు పడిన ప్రజలు వర్షంతో ఉపశమనం పొందారు. పట్టణంలోని ప్రధాన రహదారులు బురదగా మారింది. ఉదయం జెండా పండుగ కార్యక్రమం పూర్తయితన తర్వాత వర్షం కురియడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు ఊపిరిపీల్చుకున్నారు.

యథేచ్ఛగా మాంసం విక్రయాలు

విజయనగరం టౌన్: స్వాతంత్ర్య దినోత్సవం రోజున మద్యం, మాంసం దుకాణాలు మూసివేయాలన్న ప్రభుత్వ నిబంధన విజయనగరం పట్టణంలో అమలు కాలేదు. మాంసం, మద్యం దుకాణాలు తెరిచినా సంబంధిత అధికారులు చూసీచూడనట్టు వ్యవహరించారు. సెలవుపూట తక్కువ దుకాణాలు ఉండడంతో చికెన్ ధర కొండెక్కింది. మద్యం షాపులు వెనుక నుంచి యథేచ్ఛగా విక్రయాలు చోటుచేసుకున్నాయి.

'శిశుగృహ'కు పూర్వ విద్యార్థుల వితరణ


వాటర్ ప్యూయర్ అందిస్తున్న పూర్వ విద్యార్థులు

విజయనగరం రూరల్: కేఎల్‌పురం రెవెన్యూకాలనీలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిశుగృహకు నారాయణ కళాశాల పూర్వ విద్యార్థులు రూ.30వేలు విలువ చేసే వాటర్ ప్యూరిఫైర్, పరుపులు, ఫ్యాన్లు, తదితర సామగ్రిని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా పీడీ ఏఈ రాబర్ట్స్ మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో శిశుగృహను నిర్వహిస్తున్నామన్నారు. పూర్వ విద్యార్థులు ఈ సామగ్రిని అందించడం అభినందనీయమన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఆరేళ్లుగా తాము శిశుగృహకు అవసరమైన వస్తువులను అందజేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు బాలు, పృథ్వి, బాలాజీ, హేమంత్, కుసుమ, స్నేహ, యశ్వంత్, సుమ, హైమా, శరత్, శివ, గోవింద్, రవి పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాల పంపిణీ


ప్రతిభా పురస్కారం అందిస్తున్న సంఘ ప్రతినిధులు

కలెక్టరేట్: పది, ఇంటర్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన పద్మశాలి విద్యార్థులకు రిటైర్డు ఏఎస్పీ మీసాల మాధవరావు మంగళవారం ప్రతిభా పురస్కారాలు పంపిణీ చేశారు. పట్టణంలోని రోటరీ క్లబ్‌లో జిల్లా పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. 101మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ ఒక ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. సంఘం ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం జనరల్ సెక్రటరీ పెంటపల్లి తమ్మిశెట్టి, సంఘం నాయకులు కోటంశెట్టి శ్రీనివాసరావు, కొప్పల రమేష్, డాక్టరు వి.వెంకటరావు, కానూరి నారాయణరావు, ఎం.కొండలరావు, విద్యార్థులు పాల్గొన్నారు.